TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక




సోమవారం మార్చి 16, 2026 సంపుటి :01 సంచిక :57 రంగారెడ్డి పేజీలు -12 వెల-1

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## అణ్వస్త్రాలను ప్రయోగించే రాకెట్ లాంచర్లను పరీక్షించిన ఉత్తర కొరియా

- ఉత్తరకొరియా మరో అత్యాధునిక ఆయుధాన్ని పరీక్షించింది.



2లో..

## ఇస్ఫహాన్‌పై భారీ దాడులు..!

- ఇరాన్‌కు చెందిన అత్యంత కీలకమైన అణు కేంద్రం ఉన్న ఇస్ఫహాన్ నగరంపై అమెరికా-ఇజ్రాయెల్ విమానాలు విరుచుకుపడుతున్నాయి.



2లో..

## రాహుల్ గాంధీకి అది కూడా తెలియదా?: అమిత్ షా

- దేశ ప్రతిష్ట: ప్రధాని మోదీని వ్యతిరేకించే క్రమంలో రాహుల్ గాంధీ దేశాన్ని అపఖ్యాతి పాలు చేస్తున్నారని షా ఆరోపించారు.
- పార్లమెంట్ మర్యాద: పార్లమెంట్ మెట్లపై రాహుల్ గాంధీ చాయ్, పకోడీలు తీసుకోవడాన్ని తప్పుబడుతూ.. "అల్పాహారం ఎక్కడ తీసుకోవాలో కూడా ఆయనకు తెలియదా?" అని ప్రశ్నించారు.
- గత పాలనపై ధ్వజం: అస్సాంలో గత కాంగ్రెస్ ప్రభుత్వం ఏటా రూ. 150 కోట్ల వైద్య బడ్జెట్‌ను దుర్వినియోగం చేసిందని, కేవలం తమ నేతల కుటుంబాల కోసమే పనిచేసిందని విమర్శించారు.



భాజపా, ప్రధాని మోదీని వ్యతిరేకించే క్రమంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ.. దేశాన్ని అపఖ్యాతి పాలు చేసేందుకు యత్నిస్తున్నారని కేంద్రమంత్రి అమిత్ షా ఆరోపించారు. ఆయన చర్యలకు ఏ భారతీయుడూ మద్దతు ఇవ్వడని పేర్కొన్నారు.

# తమిళనాడు, బెంగాల్.. అసెంబ్లీ ఎన్నికలకు మోగిన నగారా

దేశంలో నాలుగు రాష్ట్రాలతోపాటు ఓ కేంద్ర పాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. తమిళనాడు (234), పశ్చిమ బెంగాల్ (294), కేరళ (140), అస్సాం (126)తోపాటు పుదుచ్చేరి (30) రాష్ట్రాల్లో మొత్తంగా 824 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ వివరాలను వెల్లడించింది. దీంతో ఆయా రాష్ట్రాల్లో ఎన్నికల కోడ్ తక్షణమే అమల్లోకి వచ్చింది.పుదుచ్చేరితోపాటు నాలుగు రాష్ట్రాల శాసనసభల పదవీకాలం మే, జూన్‌లలో వేర్వేరు తేదీల్లో ముగియనుంది. ఈ రాష్ట్రాల్లో ఇప్పటికే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పూర్తి చేసిన ఎన్నికల సంఘం.. క్షేత్ర స్థాయి పరిస్థితులను పర్యవేక్షించేందుకు ఆయా రాష్ట్రాల్లోనూ ఇటీవల పర్యటించింది. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్, కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషీలు షెడ్యూల్ ప్రకటించారు.


నాలుగు రాష్ట్రాలు, పుదుచ్చేరిలో..

మొత్తం ఓటర్ల సంఖ్య – 17.4 కోట్లు

మొత్తం అసెంబ్లీ స్థానాలు 824

పోలింగ్ స్టేషన్లు – 2.19లక్షలు

ఎన్నికల అధికారులు – 25 లక్షలు




### అభివృద్ధి కార్యక్రమాల్లో మైనారిటీలకు

# సింహ భాగం



- మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న సీఎం
- రంజాన్ ఇఫ్తార్ విందులో సఖ్యతకు పిలుపు
- అభివృద్ధిలో మైనారిటీలకు ప్రాధాన్యం అన్న రేవంత్
- సోదరభావంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపు

హైదరాబాద్:
అన్ని మతాలకు చెందినవారు కలిసికట్టుగా సోదరభావంతో ఈ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించుకుందామని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. రంజాన్ మాసం పురస్కరించుకుని ఆదివారం (మార్చి 15) ఎల్బీ స్టేడియంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసింది. సీఎం రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో మైనారిటీల అభ్యున్నతికి సాధ్యమైనంత మేరకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు."రంజాన్ మాసం ఒక పండుగ మాత్రమే కాదు. విలువలను గుర్తుచేసే పవిత్ర మాసం. నెల రోజులపాటు ఆత్మశుద్ధితో పరులకు సహకారం అందిస్తూ అందరితో సత్సంబంధాలను కొనసాగించడమే రంజాన్ మాసం పవిత్రత" అని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తన సందేశంలో పేర్కొన్నారు."రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమం కోసం ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుంది. క్రికెటర్ మహమ్మద్ అజారుద్దీన్?కి మంత్రి పదవి, షబ్బీర్ అలీకి సలహాదారుగా, క్రికెటర్ మహమ్మద్ సిరాజ్‌కు, బాక్సింగ్ చాంపియన్ నిఖత్ జరీన్‌కు డీఎస్పీగా ఉద్యోగ కల్పించడమే కాకుండా 2 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించాం. 8 మంది మైనారిటీ నాయకులను వివిధ కార్పొరేషన్లకు చైర్మన్లుగా నియమించాం" అని గుర్తుచేశారు.

2లో

## పోలీసులకు భయపడి.. లారీని ఢీ కొట్టి.. యువకుడి దుర్మరణం



2లో..

## కావూరు కుటుంబ సభ్యులకు చంద్రబాబు పరామర్శ




హైదరాబాద్: కేంద్ర మాజీ మంత్రి కావూరు సాంబశివరావు నీతి, నిజాయతీతో రాజకీయాలు చేశారని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడిన నాయకుడని గుర్తుచేశారు. అలాంటి నేతను కోల్పోవడం తీరని లోటని అన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని కావూరు నివాసంలో ఆయన కుటుంబ సభ్యుల్ని చంద్రబాబు పరామర్శించారు. కావూరు చిత్రపటానికి నివాళులర్పించారు. చంద్రబాబుతోపాటు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కూడా సాంబశివరావు కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు.

## వైద్య సాంకేతిక రంగం కోసం మెడ్‌టెక్ క్యాపిటల్ నిధి



విశాఖపట్నం: భారత వైద్య సాంకేతిక రంగానికి చేయూతనిచ్చేందుకు వీలుగా ఏపీ మెడ్‌టెక్ జోన్, మెడ్‌ఆర్తా క్యాపిటల్ భాగస్వామ్యంతో ప్రత్యేక మెడ్‌టెక్ క్యాపిటల్ నిధిని ఏర్పాటు చేశారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ముంబయిలో ఫండ్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఏఎంటీజెడ్ ఎండీ, వ్యవస్థాపక సీఈవో జితేంద్ర శర్మ, మెడ్‌ఆర్తా క్యాపిటల్ మేనేజింగ్ పార్ట్‌నర్ గణేశ్, మెడ్‌టెక్ నిపుణులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గోయల్ మాట్లాడుతూ.. మెడ్‌టెక్ రంగంలో ఆవిష్కరణలు, అంకుర సంస్థలకు ఈ నిధి దోహదపడుతుందన్నారు. వైద్య పరికరాల ఆవిష్కరణ, పరిశోధన, తయారీ లక్ష్యంగా నిధిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.



## మూసీ బ్యూటిఫికేషన్ పేరిట

- మూసీ ప్రాజెక్టుపై విమర్శ: మూసీ సుందరీకరణ పేరుతో ప్రభుత్వం "లూటీఫికేషన్" చేస్తోందని, రూ. 1.50 లక్షల కోట్ల నిధులు ఈ ప్రాజెక్టుకు కేటాయిస్తున్న ప్రభుత్వం, విశ్రాంత ఉద్యోగుల బకాయిల కోసం రూ. 10 వేల కోట్లు ఎందుకు కేటాయించడం లేదని ప్రశ్నించారు.

2లో..

## డ్రగ్స్ కేసులోకి నన్ను లాగితే..

## చట్టపరంగా నోటీసులిస్తా: కేటీఆర్

- పరీక్షలకు సిద్ధం: డ్రగ్స్ టెస్టు చేయించుకోవాలన్న మహేశ్‌గౌడ్ సూచనను స్వీకరిస్తున్నట్లు కేటీఆర్ ప్రకటించారు. తాను ఏ రకమైన పరీక్షకైనా (బ్లడ్, యూరిన్ లేదా హెయిర్ ఫోలికల్) సిద్ధమని స్పష్టం చేశారు.
- నైతిక బాధ్యత: ప్రజాప్రతినిధులుగా ఉన్నవారు డ్రగ్స్ వాడటం దురదృష్టకరమని, అందరూ పరీక్షలు చేయించుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.



2లో..

హైదరాబాద్: డ్రగ్స్ టెస్టు చేయించుకోవాలన్న టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ సూచనను స్వీకరిస్తున్నానని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నవారు డ్రగ్స్ వాడటం దురదృష్టకరమన్నారు. వ్యక్తిగతంగా డ్రగ్స్ వాడకాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తానన్నారు. డ్రగ్స్ వాడకం, చట్టవిరుద్ధ కార్యకలాపాలను బీఆర్ఎస్ ఖండిస్తుందని

## మొయినాబాద్ డ్రగ్స్ కేసు.. ఎంపీ పుట్టా మహేశ్‌కు స్టేషన్ బెయిల్

- స్టేషన్ బెయిల్: మొయినాబాద్ డ్రగ్స్ కేసులో ఎంపీ పుట్టా మహేశ్ కుమార్‌కు పోలీసులు స్టేషన్ బెయిల్ మంజూరు చేశారు. అనంతరం ఆయనకు నోటీసులు ఇచ్చి పంపించివేశారు.
- పరీక్షల ఫలితాలు: ఎంపీకి శనివారం రాత్రి నిర్వహించిన ర్యాపిడ్ టెస్ట్‌లో నెగిటివ్ వచ్చినప్పటికీ, తదుపరి నిర్వహించిన రక్త పరీక్షల్లో పాజిటివ్ వచ్చినట్లు ఎస్పీ



2లో..

# సంపాదకీయం

## మోదీదే ఈ శతాబ్ది!?

'ఈ శతాబ్దం నాది'... అని కలం చేతబట్టి మరీ గర్జించాడు మహాకవి శ్రీశ్రీ! సాహిత్య రంగంలో తనకు ఎదురులేదన్న ఆత్మవిశ్వాసంతో ఆయన ఈ సవాలు విసిరారు. ఈ మాటల్లో అతిశయోక్తికానీ, అహంకారం కానీ లేదని ఆయనను బాగా ఎరిగినవారు చెప్పేవారు. ఐదు దశాబ్దాల క్రితం శ్రీశ్రీ విసిరిన సవాలు ఇది! మళ్లీ ఇంత కాలానికి 'ఈ శతాబ్దం నాది' అని రాజకీయ రంగంలో మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సవాలు విసురుతున్నారు. తనను కలిసిన రాజకీయ ప్రముఖుల వద్ద ప్రధాని ఈ మాటలు అన్నారట! మీ వంటి రాజకీయ నాయకులు మరో యాభై ఏళ్ల వరకు కనిపించరని తనను కలసిన ఒక ముఖ్యుడు అన్నప్పుడు 'పచ్చాస్ సాల్ నహీ... సౌ సాల్ తక్' అంటే, యాభై ఏళు కాదు, వందేళ్ల వరకూ నా లాంటి వాడిని చూడరు అని ప్రధాని మోదీ అన్నారట. దేశ రాజకీయాల్లో తనకు ఉన్న పట్టు గురించి చెప్పడానికి ఆయన ఈ మాట అని ఉంటారు. ఈ మాటల్లో అతిశయోక్తి ఉందో లేదో తెలియదు. నిండైన ఆత్మవిశ్వాసంతో నరేంద్ర మోదీ ఈ మాట అని ఉంటారు. ఎందుకంటే, వర్తమాన రాజకీయాలలో ఆయనను ఢీకొనగల నాయకుడు కనిపించడం లేదు. రాజకీయాల్లో తన ప్రభావం వందేళ్లపాటు ఉంటుందని చెప్పడానికి మాత్రమే ఆయన పరిమితం కావడం లేదు. అందుకు అనుగుణంగా చర్యలు కూడా తీసుకుంటున్నారు. కార్యాచరణ రూపొందించుకుంటున్నారు. ఈ క్రమంలో రాజకీయాలలో అనేక వ్యూహాత్మక మార్పులకు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టబోతున్నారు. మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన ఆయన... మరో రెండు పర్యాయాలు ప్రధానమంత్రిగా ఉండాలని కూడా కోరుకుంటున్నారట! ప్రస్తుతం మోదీ వయసు 75 ఏళ్లకు పైబడింది. మరో రెండు పర్యాయాలు అంటే ఆయన వయసు 90 ఏళ్లకు చేరుకుంటుంది. దేశాన్ని సుదీర్ఘ కాలంపాటు పాలించిన ప్రధానమంత్రిగా చరిత్రలో నిలిచిపోవాలన్నది ఆయన అభిలాష అయివుండవచ్చు. ఆయన ఆకాంక్ష నెరవేరుతుందో లేదో ఇప్పుడే చెప్పలేంగానీ రాజకీయాలలో తనకు ఎదురులేకుండా చేసుకోవడానికి వీలుగా మాత్రం ప్రధానమంత్రి అనేక మార్పులకు శ్రీకారం చుట్టబోతున్నారు. ఇందులో భాగంగా ఎప్పటి నుంచో చర్చలో ఉన్న జమిలి ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధం చేస్తున్నారు. 2029లో పార్లమెంటుతోపాటు వీలైనన్ని రాష్ట్రాల శాసనసభలకూ ఒకేసారి ఎన్నికలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదాహరణకు తెలంగాణ విషయమే తీసుకుందాం! తెలంగాణ శాసనసభకు గడువు 2028 డిసెంబరుతో ముగుస్తుంది. అయితే, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వాన్ని మరో ఆరు నెలలు పొడిగించి 2029లో ఎన్నికలు నిర్వహించేలా చట్ట సవరణ చేస్తారు. బహుశా ఈ విషయం తెలిసినట్టుగా ఉంది, అందుకే తాను ఆరు నెలలు అదనంగా ముఖ్యమంత్రిగా కొనసాగుతానని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆ మధ్య అన్నారు. తమిళనాడు శాసనసభకు వచ్చే నెల ఎన్నికలు జరగబోతున్నాయి. జమిలి ఎన్నికల నిర్వహణ కోసం చేపట్టబోతున్న చర్యలలో భాగంగా మూడేళ్ల కాలాన్ని పూర్తి చేసుకొనే తమిళనాడు వంటి రాష్ట్రాల శాసనసభలకు గడువు ముగియకపోయినా 2029లోనే ఎన్నికలు జరుపుతారు. మొత్తం మీద దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల శాసనసభలకు 2034లోగా జమిలి ఎన్నికలు నిర్వహించే విధంగా చట్టంలో మార్పులు చేయబోతున్నారు.

### జమిలి ఎందుకంటే...

జమిలి ఎన్నికల కోసం ప్రధాని మోదీ ఎందుకు ఇంతగా పట్టుపడుతున్నారంటే, కారణం లేకపోలేదు. పార్లమెంటుకు జరిగే ఎన్నికల్లో జాతీయ పార్టీలకు కొన్ని అనుకూలతలు ఉంటాయి. ఓటర్లు జాతీయ పార్టీల వైపు కొంత మొగ్గు చూపుతారు. తెలంగాణ విషయమే తీసుకుందాం! ఈ అనుకూలతలను దృష్టిలో పెట్టుకొనే ప్రాంతీయ పార్టీగా ఉన్న తమకు నష్టం జరగకూడదన్న ఉద్దేశంతో 2019లో జరగవలసిన అసెంబ్లీ ఎన్నికలను అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరు నెలలు ముందుకు జరిపించుకున్నారు. ఫలితంగా 2018లోనే అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. జాతీయ స్థాయి ఎన్నికల్లో జాతీయ పార్టీలకు తప్పనిసరిగా అనుకూలతలు ఉంటాయని చెప్పడానికి 2024లో ?తెలంగాణలో జరిగిన లోక్‌సభ ఎన్నికల ఫలితాలే నిదర్శనం. ఆరు నెలల ముందు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రధాన ప్రతిపక్షంగా అవతరించగా, బీజేపీకి ఎనిమిది అసెంబ్లీ స్థానాలే లభించాయి. అదే పార్టీ ఆరు నెలల తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఎనిమిది స్థానాలు గెలుచుకోగలిగింది. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాలేదు. దీన్నిబట్టి 2029లో జమిలి ఎన్నికలు జరిపితే ప్రధాన పోటీ కాంగ్రెస్--బీజేపీ మధ్యే కేంద్రీకృతమయ్యే అవకాశముంది. ప్రజలు గంపగుత్తగా మొగ్గు చూపితే తప్ప బీఆర్ఎస్ జాతీయ పార్టీలను ఎదుర్కొనే పరిస్థితి ఉండకపోవచ్చు. బహుశా ఈ కారణంగానే తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా పేరు మార్చి తమది జాతీయ పార్టీ అని కేసీఆర్ ప్రకటించి ఉండవచ్చు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అంతరంగం ప్రాంతీయ పార్టీలకు వ్యతిరేకం. దేశంలో ప్రాంతీయ పార్టీలు బలంగా ఉండకూడదని, జాతీయ పార్టీలు మాత్రమే ఉండాలని మోదీ తలపోస్తుంటారట! ఈ నేపథ్యంలోనే, 'జమిలి ఎన్నికలకు సహకరించండి, మరో రెండు పర్యాయాలు నేనే ప్రధానమంత్రిగా ఉంటా. ఆ తర్వాత కాలం కలసి వస్తే కాంగ్రెస్ అధికారంలోకి రావొచ్చు, బీజేపీ--కాంగ్రెస్ పార్టీలు మాత్రమే మిగులుతాయి' అని ప్రధానమంత్రి తనను కలసిన కాంగ్రెస్ ముఖ్యుల వద్ద కూడా అన్నారట!

### ప్రాంతీయ పార్టీల పోరు...

దక్షిణాది రాష్ట్రాలను మినహాయిస్తే, మిగతా రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలు బలహీనపడుతున్నాయి. తృణమూల్ కాంగ్రెస్ ఒక్కటే బలంగా ఉంది. బిహార్‌లో ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్‌తో రాజీనామా చేయిస్తున్నందున అక్కడ జేడీయూ కూడా బలహీనపడవచ్చు. ఎన్నికల తర్వాత నితీశ్‌తో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయించాలన్నది ఎన్నికలకు ముందే కుదుర్చుకున్న అవగాహన. వయోభారం, అనారోగ్యం కారణంగా ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకోవడానికి నితీశ్ కూడా అంగీకరించారు. అయితే, ఈ పరిణామాన్ని దృష్టిలో పెట్టుకొని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా జాతీయ రాజకీయాల్లోకి వెళతారని, ఉపప్రధాని అవుతారని ప్రచారం చేశారు. లోకేశ్ ముఖ్యమంత్రి అవుతారని కూడా ప్రచారం జరిగింది. అయితే ఈ ప్రచారాల్లో వాస్తవం లేదని తేలిపోతోంది.

## అభివృద్ధి కార్యక్రమాల్లో మైనారిటీలకు సింహ భాగం

మొదటి పేజీ తరువాయి

ఈ రంజాన్ పండుగ ప్రజల్లో సఖ్యత, సోదరభావం తీసుకొచ్చి హిందువులు, ముస్లింలు, సిక్కులు, క్రిస్టియన్లు అందరూ మత సామరస్యంతో రాష్ట్ర అభివృద్ధి ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. ప్రతి సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల్లో మైనారిటీలకు సింహ భాగమిచ్చి ముందుకు నడిపిస్తున్నామని, ఇంటిగ్రేటెడ్ హాస్టళ్లలో మైనారిటీలకు అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. "ఈ ప్రభుత్వం మనందరిదీ. నేను మీ సోదరుడిని. మనమందరం కలిసి తెలంగాణ, హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేసుకుందాం. అందరం కలిసి కష్టపడితేనే ఈ రాష్ట్రం, దేశం ప్రగతి పథంలో ముందుకు సాగుతాయి. ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో మీ అందరి సహకారం కావాలి" అని కోరారు.

## మూసీ బ్యూటిఫికేషన్ పేరిట లూటిఫికేషన్: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

సిద్దిపేట టౌన్: మూసీ బ్యూటిఫికేషన్ పేరిట లూటిఫికేషన్ చేసి సీఎం రేవంత్‌రెడ్డి రూ.కోట్లు కొల్లగొడుతున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. పీఆర్సీ రిపోర్టు వస్తే ఉద్యోగులకు జీతాలు పెంచాల్సి వస్తుందన్న కారణంతో దానిని పొడిగిస్తున్నారని ఆరోపించారు. ఉపాధ్యాయులకు వేతనాలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని తగ్గించాలని విద్యాకమిషన్ రిపోర్టులో ఉందన్నారు. ఇది ముమ్మాటికీ రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా తయారు చేసిన నివేదిక అని ఆరోపించారు. మూసీ సుందరీకరణకు రూ.1.50 లక్షల కోట్ల నిధులుంటాయిగానీ, విశ్రాంత ఉద్యోగులకు ఇచ్చేందుకు రూ.10 వేల కోట్లు లేవా? అని ప్రశ్నించారు. సిద్దిపేటలో రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగులు ఆదివారం ఒక్కరోజు నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారికి మద్దతుగా హరీశ్‌రావు మాట్లాడారు. పదవీ విరమణ ప్రయోజనాలు రాక పదుల సంఖ్యలో విశ్రాంత ఉద్యోగులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆక్షేపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వచ్చే బడ్జెట్‌లో బకాయిల కోసం రూ.10వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

## మూసీ భూములను ప్రపంచ బ్యాంక్‌కు కట్టబెట్టే యత్నం: కవిత



హైదరాబాద్: మూసీపై ఇప్పటివరకు ప్రభుత్వం డీపీఆర్‌ను విడుదల చేయలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. పూర్తి డీపీఆర్‌ను విడుదల చేయకపోవడం వెనుక మోసం ఉందని, మూసీ భూములను ప్రపంచ బ్యాంక్‌కు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి.. చిన్న మోదీలా వ్యవహరిస్తున్నారని ఆక్షేపించారు. హైడ్రాను పెట్టి అరాచకం చేస్తున్నారని మండిపడ్డారు.

## పేద విద్యార్థులకు అండగా వరల్డ్ విజన్ ఇండియా స్వచ్ఛంద సంస్థ: మంత్రి ఫరూక్



నంద్యాల: నంద్యాలలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం 'వరల్డ్ విజన్ ఇండియా' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరై, సంస్థ గుర్తించిన విద్యార్థులకు స్వయంగా ప్లేట్లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ.. 2019లో స్థాపించిన వరల్డ్ విజన్ ఇండియా సంస్థ సమాజంలో విద్య, ఆరోగ్యం, బాలల భద్రత కోసం విశేష సేవలు అందిస్తుందని చెప్పారు. ఇప్పటివరకు ఈ సంస్థ ద్వారా 15 గ్రామాల్లో మొత్తం 2040 మంది పేద విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేయడం శుభ పరిణామం అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతోపాటు, ఇలాంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి పేద ప్రజలు, విద్యార్థులకు అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ విజన్ ఇండియా ఆఫీసర్ తిరుపతిరావు, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు జేసీ, రవికుమార్‌తోపాటు తెదేపా నాయకులు, అయ్యలూరు మాజీ సర్పంచ్ త్రిలింగేశ్వర్ రెడ్డి, మునగాల విశ్వనాథరెడ్డి, కామిని మల్లికార్జున, చంద్రశేఖర్ రెడ్డి, సంస్థ ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీ నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ జిల్లా ఛైర్మన్‌గా కునిగిరి నీలకంఠ



ఆదోని మార్కెట్: ఆదోని పట్టణానికి చెందిన భాజపా సీనియర్ నాయకుడు కునిగిరి నీలకంఠ ఆంధ్రప్రదేశ్ నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ జిల్లా ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ.. ప్రకృతి సంరక్షణకు తన వంతు కృషి చేస్తానన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఆదోని నియోజకవర్గం భాజపా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని జోనల్ అధ్యక్షులు ఉషారాజ్, మహాదేవ్, మెహబూబ్ బాషా, నాగార్జున, వేణుగోపాల్ తోపాటు నాయకులు నాగరాజుగౌడ్, ఉపేంద్ర తదితరులు నీలకంఠను శాలువా, పూలమాలతో సత్కరించారు.

## రాహుల్ గాంధీకి అది కూడా తెలియదా?: అమిత్ షా

మొదటి పేజీ తరువాయి

అస్సాం పర్యటనలో భాగంగా వైద్యారోగ్య రంగంలో రూ.2 వేల కోట్లకుపైగా విలువైన ప్రాజెక్టులకు కేంద్రమంత్రి ఆదివారం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ గత పాలనపై విమర్శలు చేశారు.

"అస్సాం (యూంయిఎ)లో కాంగ్రెస్ తన 15 ఏళ్ల పాలనలో వైద్యారోగ్య రంగానికి సంబంధించిన బడ్జెట్ నుంచి ఏటా రూ.150 కోట్లు కాజేసింది. ఆ సమయంలో ఆరోగ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ఆ పార్టీ కేవలం తమ నేతల కుటుంబాల ఆర్థిక ప్రయోజనాల కోసమే పనిచేసింది" అని అమిత్ షా (యూఎఔ ూష్ట్రుష్ట్ర) ఆరోపించారు. సమాజంలోని అన్ని వర్గాలకూ అందుబాటు ధరల్లో వైద్య సేవలు లభించేలా భాజపా కృషి చేస్తోందని చెప్పారు. రాష్ట్రంలోని వైద్య సదుపాయాలను గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాల స్థాయికి తీర్చిదిద్దారని సీఎం హిమంత బిశ్వశర్మను అభినందించారు.

అసెంబ్లీ ఎన్నికలు.. నేడు షెడ్యూల్ విడుదల!

ఇటీవల దిల్లీలో ఏఐ సదస్సులో యూత్ కాంగ్రెస్ నేతలు చొక్కాలు విప్పి నిరసన చేపట్టిన వ్యవహారంపై అమిత్ షా మండిపడ్డారు. అదేవిధంగా పార్లమెంట్ మెట్లపై నిలబడి రాహుల్ గాంధీ (=ుష్ట్రబశ్రీ +ుఅఏష్ట్రఱ) చాయ్, పకోడీలు తీసుకోవడాన్ని కూడా ఖండించారు. పార్లమెంట్ అనేది ప్రజాస్వామ్యానికి పవిత్ర ప్రదేశమని, అల్పాహారం ఎక్కడ తీసుకోవాలో కూడా ఆయనకు తెలియదా? అని ప్రశ్నించారు. ఇదిలా ఉండగా.. త్వరలో ఎన్నికలు జరగనున్న అస్సాంలో అమిత్ షా పర్యటించడం నాలుగు నెలల్లో ఇది నాల్గోసారి.ద

## అణ్వస్త్రాలను ప్రయోగించే రాకెట్ లాంచర్లను పరీక్షించిన ఉత్తర కొరియా

మొదటి పేజీ తరువాయి

ఉత్తరకొరియా మరో అత్యాధునిక ఆయుధాన్ని పరీక్షించింది. 600 ఎంఎం క్యాలిబర్ కలిగిన 12 మల్టీపుల్ రాకెట్ లాంచర్లను పరీక్షించింది. ఈ విషయాన్ని ఆ దేశ ప్రభుత్వ మీడియా కేసీఎన్ఏ వెల్లడించింది. ఈ వారం అమెరికా, దక్షిణ కొరియా దేశాలు సంయుక్త యుద్ధ విన్యాసాలు చేయడంతో ఉత్తర కొరియా వరుసగా ఆయుధాలను పరీక్షిస్తోంది.

దాదాపు 420 కిలోమీటర్ల దూరంలోని శత్రు స్థావరాలను అంతం చేసేలా ఈ రాకెట్ లాంచర్లను నిర్మించినట్లు ఆ పత్రిక పేర్కొంది. దీంతోపాటు టాక్టికల్ న్యూక్లియర్ వెపన్స్ శక్తిపై ఓ అవగాహన కోసం దీనిని పరీక్షించినట్లు తెలిపింది. ఈ పరీక్షలను ఉ.కొరియా అధినేత కిమ్ స్వయంగా పర్యవేక్షించారు. ఆయనతోపాటు దేశ వారసురాలిగా భావిస్తున్న కిమ్ జుయే కూడా ఉన్నారు. ఈ పరీక్షల్లో 364 కిలోమీటర్ల దూరంలోని ఓ ద్వీపంలోని లక్ష్యంపై గురిపెట్టినట్లు కేసీఎన్ఏ వెల్లడించింది. ఈ రాకెట్ అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాన్ని ఛేదించినట్లు పేర్కొంది. శనివారం ఉ.కొరియా ఏకంగా 10 బాలిస్టిక్ క్షిపణులను సముద్రంలోకి పరీక్షించి బల ప్రదర్శన చేసింది. రాజధాని ప్యాంగ్యాంగ్ సమీపం నుంచి ఈ క్షిపణులను ప్రయోగించారని.. అవి ఎంత దూరం ప్రయాణించాయో తమకు తెలియదని దక్షిణ కొరియా సైన్యం తెలిపింది. మరోవైపు, క్షిపణి ప్రయోగాన్ని గుర్తించిన వెంటనే జపాన్ ప్రధాని కార్యాలయం అత్యవసర స్పందన చర్యలు ప్రారంభించింది. క్షిపణి ప్రయోగం తర్వాత సముద్రంలో ప్రయాణిస్తున్న నౌకలకు జపాన్ తీర దళం అత్యవసర సూచనలు జారీచేసింది.

## ఇస్ఫహాన్‌పై భారీ దాడులు..!

మొదటి పేజీ తరువాయి

ఇరాన్‌కు చెందిన అత్యంత కీలకమైన అణు కేంద్రం ఉన్న ఇస్ఫహాన్ నగరంపై అమెరికా-ఇజ్రాయెల్ విమానాలు విరుచుకుపడుతున్నాయి. ఆదివారం ఉదయం నుంచి నగరంలోని వివిధ ప్రదేశాల్లో భారీ పేలుళ్లు వినిపించినట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. చాలా చోట్ల భారీ ఎత్తున నల్లని పొగ ఆకాశాన్ని కమ్మేసింది. అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు చాలా తక్కువ ఎత్తులో ఎగురుతూ ఈ దాడులు చేసినట్లు చెబుతున్నారు.

**స్పేస్ రీసెర్చ్ సెంటర్‌పై దాడి..**

పశ్చిమ టెహ్రాన్‌లోని ఇరాన్ స్పేస్ రీసెర్చ్ సెంటర్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దళాలు దాడులు చేశాయి. ఇరాన్ తనకు అవసరమైన శాటిలైట్ ఇంటెలిజెన్స్ మ్యాపింగ్ సమాచారాన్ని ఇక్కడి నుంచే సేకరిస్తుంది.

**భారీ బాంబర్‌ను పంపిన సెంట్రల్ కమాండ్..**

ఇరాన్‌పై దాడులకు అమెరికా తన వద్ద ఉన్న బి-52 బాంబర్ విమానాన్ని పంపినట్లు తెలుస్తోంది. ఇది దాదాపు 38 టన్నుల బాంబులను తీసుకెళ్లగలదు. దీనికి సంబంధించిన వీడియోను సెంట్రల్ కమాండ్ ఎక్స్ ఖాతాలో పోస్టు చేసింది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో ఆదివారం ఉదయం దాదాపు 20 నిమిషాల వ్యవధిలోనే 20 భారీ పేలుళ్లు వినిపించినట్లు స్థానికులు వెల్లడించారు. ముఖ్యంగా నగరంలోని ఎయిర్‌పోర్టు వద్ద ఇవి చోటు చేసుకున్నట్లు చెబుతున్నారు.

## పోలీసులకు భయపడి.. లారీని ఢీ కొట్టి.. యువకుడి దుర్మరణం

మొదటి పేజీ తరువాయి

గన్నవరం: కృష్ణా జిల్లా గన్నవరం మండలం ఔటుపల్లిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. ట్యూషన్‌కు వెళ్లిన అన్నదమ్ములు తిరిగి ఇంటికి వస్తుండగా మార్గమధ్యలో పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. యువకులు భయపడి బైక్‌ను వెనక్కి తిప్పే క్రమంలో ఎదురుగా వచ్చే వాహనాన్ని ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో గాయపడిన ఇద్దర్నీ చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ ప్రణయ్ మరణించాడు. అతడిని కీసరపల్లివాసిగా పోలీసులు గుర్తించారు. అయితే, ద్విచక్రవాహనాన్ని ఆపే క్రమంలో.. కానిస్టేబుల్ వెంటపడి బైక్ హ్యాండిల్ పట్టుకొని లాగారని మృతుని బంధువులు ఆరోపిస్తున్నారు.

## మొయినాబాద్ డ్రగ్స్ కేసు.. ఎంపీ పుట్టా మహేశ్‌కు స్టేషన్ బెయిల్

మొదటి పేజీ తరువాయి

ఏలూరు: మొయినాబాద్ డ్రగ్స్ కేసులో ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్‌కు స్టేషన్ బెయిల్ మంజూరైంది. ఆయనకు నోటీసులు ఇచ్చి పోలీసులు వదిలేశారు. మొయినాబాద్ డ్రగ్స్ కేసులో ఆరుగురికి పాజిటివ్ వచ్చినట్లు ఇవాళ ఉదయం ఈగల్ బృందం ఎస్పీ గిరిధర్ వెల్లడించిన సంగతి తెలిసిందే. మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి, ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్‌తోపాటు రితేశ్‌రెడ్డి, నమిత్, కౌశిక్ రవి, అర్జున్‌రెడ్డిలకు పాజిటివ్ వచ్చినట్లు చెప్పారు. శనివారం రాత్రి నిర్వహించిన ర్యాపిడ్ టెస్ట్‌లో ఎంపీ పుట్టా మహేశ్‌కు నెగిటివ్ వచ్చిందని.. రక్త పరీక్షలో పాజిటివ్ వచ్చిందని ఎస్పీ తెలిపారు. ఈ క్రమంలో మహేశ్‌కుమార్‌కు స్టేషన్ బెయిల్ మంజూరు చేశారు.

## డ్రగ్స్ కేసులోకి నన్ను లాగితే..

మొదటి పేజీ తరువాయి

డ్రగ్స్‌ను వినియోగించేది ఎంతటివారైనా శిక్షించాలని డిమాండ్ చేశారు.

" రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు డ్రగ్స్ టెస్టుకు సిద్ధంగా ఉండాలి. నేను ఏ పరీక్షకైనా సిద్ధమని ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేశా. ప్రజాప్రతినిధులు డ్రగ్స్ టెస్టు చేయించుకొని అందరికీ ఆదర్శంగా ఉందాం. డ్రగ్స్ కేసులోకి నన్ను లాగితే చట్టపరంగా నోటీసులిస్తా" అని అన్నారు.

మొయినాబాద్ డ్రగ్స్ కేసుపై మాజీ మంత్రి కేటీఆర్ బృందం సమాధానం చెప్పాలని మహేశ్‌కుమార్ గౌడ్ డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. కేటీఆర్, ఆయన అనుచరులు డ్రగ్స్ తీసుకుంటున్నట్లు అనుమానాలు ఉన్నాయని, అవసరమైతే డ్రగ్స్ పరీక్షలకు కేటీఆర్ సిద్ధం కావాలని ఆయన అన్నారు.

# కార్మికులకు మహిళా ఎస్ఐ సుజాత కౌన్సిలింగ్





**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):** అనపర్తి మండలంలో వలస కార్మికుల సమాచారం సేకరించి యాంటీ ఇన్సిడెంట్ పై వెరిఫై చేయడం జరిగింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సిఐ సుమంత్ సూచనలతో ఆదివారం వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న వలస కార్మికుల సమాచారం సేకరించి వారందరికీ అనపర్తి మహిళా ఎస్ఐ వి సుజాత కౌన్సిలింగ్ ఇచ్చారు. దీని ముఖ్య ఉద్దేశం నేరస్తులు ఎవరైనా ఉంటే గుర్తించడం,అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూడటమే యాంటీ ఇన్సిడెంట్ ని వెరిఫై ముఖ్య ఉద్దేశమని ఎస్ఐ సుజాత తెలిపారు.

# ప్రసిద్ధి గాంచనున్న వారాహి మాత ఆలయం: మాజీ ఎమ్మెల్యే"సత్తి"



**భారతీయ వెలుగు, తూ గో జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి/బలభద్రపురం):** భూగర్భంలో నిర్మించిన వారాహి మాత ఆలయం అత్యంత అద్భుతంగా ఉందని రానున్న రోజుల్లో అత్యంత మహి మాన్వితమైన కాశీలోని వారాహి అమ్మవారి ఆలయం ప్రసిద్ధి చెందిన విధంగా ప్రసిద్ధిగాంచడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం తోటలో మహాలక్ష్మి ఆలయ ప్రాంగణంలో నిర్మించిన భూగర్భ వారాహి మాత ప్రారంభోత్సవ,విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఘనంగా మోత రోహిత్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు



**భారతీయ వెలుగు,హైదరాబాద్, మార్చి 15:** ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మోత రోహిత్ ముదిరాజ్ జన్మదినం సందర్భంగా ఆదివారం బర్కత్ పుర లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలను పార్టీ నేతలు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. జిహెచ్ఎంసి మాజీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మోత రోహిత్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ యంగ్ డైనమిక్ నాయకుడు వెంకట్రామ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ



**భారతీయ వెలుగు / బంట్వారం ప్రతినిధి : మార్చ్ 15**
బీఆర్ఎస్ పార్టీకి చెందిన యువ నాయకుడు వెంకట్రామ్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మరియు గ్రామ సర్పంచ్ మల్లేశం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వెంకట్రామ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా మల్లేశం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందంగా. జరుపుకున్నారు. అనంతరం వెంకట్రామ్ రెడ్డికి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ, యువ నాయకుడు వెంకట్రామ్ రెడ్డి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ ముందుకు సాగుతున్నారని అన్నారు. ఆయనకు భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.అలాగే వెంకట్రామ్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులను మరెన్నో సంతోషంగా జరుపుకోవాలని, ఆరోగ్యంగా దీర్ఘాయుష్షుతో ఉండాలని నాయకులు, కార్యకర్తలు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కలెక్టర్ గ్యాస్ కొరత లేదని ప్రకటన

» సూర్య గ్యాస్ ఏసేన్సీ స్టాక్ లేదని సమాధానం
» వారం రోజుల క్రితం బుక్కింగ్ సిలెండర్ ఇవ్వలేదన్న వినియోగదారు

**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, మార్చి:15,**
దేశంలోనే వంట గ్యాస్ కొరత లేదని ప్రధాని మోదీ, తెలంగాణ లో సీఎం రేవంత్ రెడ్డి, వికారాబాద్ జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని జిల్లా కలెక్టర్ దీపక్ తివారిలు ప్రకటనలు ప్రకటిస్తే వికారాబాద్ పట్టణంలోని అలంపల్లి రోడ్డులో సినిమాక్స్ టాకీస్ పక్కన గల సూర్య గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు యుద్ధం కారణంగా సప్లై లేదని వినియోగ దారులకు శనివారం తెలిపారు. ఎవరి మాటలు నమ్మాలో తెలియక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పట్టణంలో ఓ వినియోగదారు గత ఆదివారం 8వ తేదీన గ్యాస్ బుక్ చేసుకున్నారు. రెండు రోజుల్లో వస్తుందని ఎదిరిచూచిన రాకపోవడంతో సదరు గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు చైతన్యను అడిగితే రొండు రోజుల్లో




వస్తుందని సమాధానం ఇచ్చారు. బుక్ చేసి వారం రోజులు గడిచిన సిలెండర్ ఇవ్వకపోవడంతో గల్లీలోకి వచ్చినా సప్లై బాయిని అడిగితే మీరు బుక్ చేయలేదని చెప్పడంతో వినియోగదారు అవకాకైయ్యారు.
జిల్లా కలెక్టర్ శనివారం తాజాగా ఓ ప్రకటన విడుదల చేస్తూ...
గృహావసరాలకు, విద్యాలయాలు, ఆసుపత్రులకు ఎల్. పీ.జీ సరఫరాలో ఎలాంటి లోటు లేదని, ప్రజలు ఎవ్వరు ఆందోళన చెందవద్దని కలెక్టర్ తెలిపారు.
జిల్లాలో గృహ అవసరాలకు, విద్యాలయాలు, ఆసుపత్రులకు అవసరమైన ఎల్.పీ.జీ. సిలిండర్ల సమస్య లేదని, అవసరమైన మేర సరఫరా చేసేందుకు పగడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగిందని, జిల్లా, మండలాల వారీగా బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని, గృహ అవసరాలకు ఉపయోగించే సిలిండర్ లను ఎవ్వరైనా అక్రమంగా నిల్వ చేసిన, బ్లాక్ మార్కెటింగ్ చేసిన అట్టి వ్యక్తులపైన చట్ట రీత్యా చర్యలు తీసుకోబడునని, బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 7 (నిత్యావసర వస్తువుల పరిరక్షణ) చట్టం ప్రకారం కఠినచర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. సదరు గ్యాస్ ఏజెన్సీ పనితీరును జిల్లా యంత్రాంగం సమీక్షిస్తే అసలు విషయాలు బయటకు పడొచ్చానే, అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఉనియోగ దారులు ఆరోపిస్తున్నారు.

# జనాభా లెక్కలు 2027, సక్రమమ్ చేయుటకు శిక్షణ తరగతులు

## – వికారాబాద్ డిఆర్ఓ సుదీర్

**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, మార్చి:15,**
జనాభా లెక్కలు 2027, శిక్షణ తరగతుల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా డిఆర్ఓ సుదీర్ హాజరయ్యారు. ఆదివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మంగీలాల్ మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో అధికారులు పక్కాగా సర్వే నిర్వహించి జనాభా గణన చేయాలని, మొదటి దశలో హౌస్ లిస్టింగ్ (ఇండ్ల జాబితా) మే11-జూన్ 9వరకు, రెండవ దశ జనాభా గణన ఫిబ్రవరి 2027వ సంవత్సరంలో జరుగుతుందన్నారు. మార్చి1, 2027వ తేదీని రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారని, ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు, ప్రణాళికలు రూపొందించడానికి, జనాభా గణాంకాలు కీలకంగా ఉంటా యన్నారు, ఈ గణన దేశంలో మొదటిసారిగా డిజిటల్ విధానం ద్వారా మొబైల్ యాప్, వెబ్ పోర్టల్ల ను ఉపయోగించి, ఈ సర్వేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా నమోదు చేసుకునేందుకు ప్రత్యేక పోర్టల్ ను జనాభా గణన ప్రారంభానికి ముందు అందుబాటులో కి తీసుకువస్తామని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాలు మూడు రోజుల పాటు జరుగుతాయని తెలిపారు. జనాభా లెక్కల ట్రైనింగ్ ప్రోగ్రాం అంటే ప్రభుత్వం జనాభా లెక్కలు తీసే ముందు అధికారులు, సర్వేయర్లు (ఏనుమిరేటర్స్), సూపర్వైజర్ల



వంటి సిబ్బందికి ఇచ్చే శిక్షణ కార్యక్రమం, ఈ ట్రైనింగ్లో ప్రజల వివరాలు ఎలా సేకరించాలి, ఎలా నమోదు చేయాలి అనే విషయాలు నేర్పుతారు.ట్రైనింగ్ ప్రోగ్రాం లో ఏమి నేర్పుతారు జనాభా లెక్కల విధానం ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు ఎలా తీసుకోవాలి. డిజిటల్ యాప్ ఉపయోగం, ఈసారి ఎక్కువగా మొబైల్ యాప్ ద్వారా డేటా నమోదు చేయడం నేర్పుతారు.ప్రశ్నలు ఎలా అడగాలి, కుటుంబ సభ్యుల వివరాలు, విద్య, ఉద్యోగం, గృహ వివరాలు ఎలా అడగాలి. డేటా భద్రత -- వ్యక్తిగత సమాచారాన్ని రహస్యంగా ఎలా ఉంచాలి.
ఎన్యూమరేషన్ బ్లాక్ పని
ప్రతి సర్వేయర్కు 150--180 ఇళ్ల వరకు బాధ్యత ఉండవచ్చు,
ట్రైనింగ్ ఎలా జరుగుతుంది. సాధారణంగా 2, 3 రోజులు లేదా కొన్ని రోజులు క్లాస్ ట్రైనింగ్ ఉంటుంది. మాస్టర్ ట్రైనర్లు ఫీల్డ్ ట్రైనర్లు, ఎన్యూమరేటర్లు అనే మూడు స్థాయిల్లో శిక్షణ ఇస్తారు.
ప్రాక్టికల్గా మొబైల్ యాప్ లేదా ఫారమ్ ఎలా నింపాలో చూపిస్తారు. జనాభా లెక్కల దశలు (భారతదేశం)



1.హౌస్ లిస్టింగ్ ు హౌసింగ్ సెన్సస్ ఇళ్ల వివరాలు (2026 ప్రారంభం) 2. పాపులేషన్ ఎన్యూమరేషన్, ప్రతి వ్యక్తి వివరాలు నమోదు (2027లో).పూర్తి అవుతుంది. ఈ ట్రైనింగ్ పూర్తయిన తర్వాత సిబ్బంది ఇంటింటికి వెళ్లి జనాభా లెక్కలు సేకరిస్తారు. జనాభా లెక్కల అధికారులు శ్రీకాంత్ నాయక్, వంగ పండు గీత, పిపిటి ద్వారా శిక్షణ నిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిసిఇఓ సుధీర్,ముఖ్య ప్రణాళిక అధికారి వెంకటేశ్వర్లు, తాండూర్ డిఆర్ఓ అనిత, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ,రవి చంద్ర, రాఘవేందర్ రెడ్డి, అన్ని మండలాల తహసీల్దార్ లు ,డిప్యూటీ తహసీల్దార్ లు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తురుమామిడి గ్రామంలో 31వ ఉరుసు షరీఫ్ మహోత్సవాలకు ఆహ్వాన కార్యక్రమం .

**భారతీయ వెలుగు / బంట్వారం ప్రతినిధి : మార్చ్ 15**
బంట్వారం మండలం తురుమామిడి గ్రామంలో నిర్వహించనున్న 31వ ఉరుసు షరీఫ్ మహోత్సవాల సందర్భంగా ప్రత్యేక ఆహ్వాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు కలిసి బంట్వారం గ్రామ సర్పంచ్ మరియు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మల్లేశం గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఉరుసు షరీఫ్ మహోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేశారు.ప్రతి సంవత్సరం భక్తి, శ్రద్ధలతో నిర్వహించే ఉరుసు షరీఫ్ మహోత్సవాలు గ్రామ ప్రజల మధ్య ఐక్యతను, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయి. ఈ ఏడాది జరుగనున్న 31వ ఉరుసు షరీఫ్ మహోత్సవాలను మరింత ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ కార్యక్రమానికి పరిసర ప్రాంతాల నుండి



భక్తులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మల్లేశం గారు మాట్లాడుతూ ఉరుసు షరీఫ్ మహోత్సవాలు గ్రామంలో శాంతి, సౌహార్దం మరియు సోదరభావానికి ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. మత భేదాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలు కలిసి ఈ ఉత్సవాలలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఉత్సవాలు విజయవంతంగా జరిగేలా తాను పూర్తి సహకారం అందిస్తానని కూడా తెలిపారు.ఈ ఆహ్వాన కార్యక్రమంలో ఉరుసు కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు. వారు సర్పంచ్ మల్లేశం గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఉత్సవాలకు తప్పకుండా విచ్చేసి ఆశీర్వదించాలని కోరారు.మొత్తంగా బంట్వారం మండలం తురుమామిడి గ్రామంలో జరగనున్న 31వ ఉరుసు షరీఫ్ మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు గ్రామ ప్రజలు ఉత్సాహంగా ముందుకు వస్తున్నారు. ఈ మహోత్సవాలు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పడమే కాకుండా ప్రజల మధ్య ఐక్యతను మరింత బలపరుస్తాయని నిర్వాహకులు తెలిపారు.

# మహిళ సంకల్పిస్తే ఏదైనా సాధ్యం

» హైడ్రా కమిషనర్ రంగనాథ్
» అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో ఘనంగా మహిళాదినోత్సవ వేడుకలు..
» ఉచితఅంబులెన్స్ సేవలను ప్రారంభించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్..

**భారతీయ వెలుగు శేరిలింగంపల్లి**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మియాపూర్ డివిజన్ పరిధిలో అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు, పురుషోత్తం ఆధ్వర్యంలో మహిళల కోసం విశేష కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. గత 15 రోజులుగా మియాపూర్ పరిధిలోని వివిధ కాలనీలలో మహిళల కోసం వినోదాత్మక గేమ్స్ , ప్రతిభా పోటీలు నిర్వహించి మహిళలలోని ప్రతిభను వెలికితీయడానికి ప్రత్యేక ప్రయత్నం చేశారు.
ఈ పోటీలలో విజేతలకు మొత్తం 24 మొదటి బహుమతులు (ప్రతి ఒక్కరికీ రూ.5,000 విలువైన బహుమతి) మరియు 24 రెండవ బహుమతులు (ప్రతి ఒక్కరికీ రూ.3,000 విలువైన బహుమతి) అందజేశారు. అదనంగా పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు ప్రోత్సాహకంగా చీరలను పార్టిసిపేషన్ గిఫ్ట్లుగా 800 వందలు మందికి అందజేసారు.
మహిళ మహారాణి మహిళ సంకల్పిస్తే ఏదైనా సాధ్యం అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం మియాపూర్లోని ప్రగతి ఎంక్లేవ్ కమ్యూనిటీ హాల్ లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యంత వైభవంగా





జరిగింది. కార్యక్రమంలో బహుమతి ప్రదానోత్సవం , విందు కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఇదే సందర్భంగా మియాపూర్ ప్రాంత ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ఉచిత అంబులెన్స్ సేవలను ప్రారంభించారు. ఈ సేవను హైడ్రా కమిషనర్ రంగనాథ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైడ్రా కమిషనర్ రంగనాథ్, ప్రిన్సిపల్ కమిషనర్ ఇన్కమ్ ట్యాక్స్ కె మధుసూదన్,అర్జున అవార్డు గ్రహీత జీవంజీ దీప్తి, డాక్టర్ జె బి రావు మియాపూర్ లా అండ్ ఆర్డర్ ఎస్.ఐ వెంకటేష్, కిమ్స్ ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ కావ్య ప్రియ,మియాపూర్ జడ్పీహెచ్ఎస్ ప్రిన్సిపాల్ వసుంధర, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్ బోయిని మహేష్ యాదవ్, నిమ్మల రామకృష్ణ గౌడ్,మోహన్ ముదిరాజ్,మువ్వ సత్యనారాయణ, పురుషోత్తం యాదవ్, ఓం ప్రకాష్, కృష్ణ పటేల్,డిఎస్ ఆర్ కె ప్రసాద్, బాబ్జి, సుధీర్,వినయ్





ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్,తదితర ప్రముఖులు ఏ ఆర్ పి టీం సభ్యులు, అట్టేపల్లి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.దాదాపు 1300 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ, మహిళలు సమాజ అభివృద్ధికి పునాది, మహిళ సాధికారతే దేశ అభివృద్ధికి మార్గం అని తెలిపారు. ఇంత భారీ స్థాయిలో మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం తనకు ఎంతో ఆనందంగా ఉందని పేర్కొంటూ, పాల్గొన్న ప్రతి మహిళకు ధన్యవాదాలు తెలియజేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# గోపాలనగర్‌లో అక్రమ నిర్మాణాలు

గున్నాల అనిల్ రెడ్డి
భారతీయ వెలుగు ప్రత్యేక ప్రతినిధి

- అక్రమ భవంతులకు హైడ్రా వర్తించదా...
- చట్టం అధికార యంత్రంగానికి చుట్టం
- నీరు, డ్రైనేజ్ సమస్యలతో ప్రజలు ఇబ్బంది
- ఉన్నతాధికారుల ఆదేశాలు బేకాతరు...
- చట్టాలు ఏమయ్యాయి వారికి చుట్టాలు అయ్యాయా..!?
- అవినీతిలో బంది అయ్యిందా...?
- నాటి అధికారాలు ఎక్కడికి పోయాయి...? పాలకుల సంకన చేరింద...
- ఒకే మీటర్‌తో మొత్తం భవనానికి విద్యుత్...!
- బిల్డర్లకు కొమ్ము కాస్తున్న అధికార యంత్రాంగం
- తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శనంగా నిలుస్తున్న కూకట్ పల్లి
- జిహెచ్ఎంసి యంత్రాంగం పని తీరుకు
- పట్టణ ప్రణాళిక అధికారులకు ఇవ్వాలి ఉత్తమ భిరుదు...!
- నేతలుగా చెప్పుకుంటు అనధికార నిర్మాణాల దారులకు వతస్థు...బెదిరింపులు
- టౌన్ ప్లానింగ్ సిబ్బందికి తాయిలాలు

భారత రాజ్యాంగం దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని ప్రజలకు రక్షణ, న్యాయం సమానంగా అంధించాలని ప్రాథమిక హక్కులు, విధులు, బాధ్యతలను కలిగిఉంటారని ఉద్బోదిస్తుంది. అధికారం చేపట్టిన రాజకీయ పార్టీలు వారి-వారి పార్టీలు/వ్యక్తులు స్వంత ఎజెండాలను అమలు పరుస్తూ హుకూమత్ చెలయిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేరు - వేరు పార్టీలు అధికారం లో కొనసాగుతున్న సందర్భాల్లో ఆధిపత్య పోరు మరి దారుణంగా మారుతుంది. అజమాహిషి కోసం ప్రజలకు లాభ - నష్టాలను గాలికి వదిలేసి వ్యక్తిగత స్వార్థంతో పనిచేస్తూ ప్రజాధనాన్ని కొల్లగొడుతూ... అధికారాన్ని చెలయిస్తారు. యధా రాజా - తదా ప్రజా అన్నట్లు పాత సామెత కు కాలం చెల్లిపోయింది. "నాయకులు అడ్డ దారులు తొక్కుతే .....అధికారులు లంచాలు భోక్కుతున్న కొత్త నానుడి వచ్చింది...

వికారం - పనులు నాయకులకను సైయిగల్లో జిహెచ్ఎంసి అధికారులు చేతివాటం ప్రధర్శిస్తూ... గోపాల్ నగర్ లో , గోకుల్ ప్లాట్స్ లో బిల్డర్లు అధికారులను ప్రజాప్రతినిధులను తమ గుప్పిట్లో పెట్టుకుని అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. ఈ బిల్డర్ కి నిబంధనలు ఉండవు, వారికి అనుమతులు ఉండవు , 300 గజాలలో 5 అంతస్తుల వరకు నిర్మాణం చేపట్టిన వారి జోలికి వెళ్లరు. సెట్ బ్యాక్ ఉండవు, చట్టాలు ఏమయ్యాయి వారికి చుట్టాలు అయ్యాయా..!? అవినీతిలో బంది అయ్యిందా...? నాటి అధికారాలు ఎక్కడికి పోయాయి...? పాలకుల సంకన చేరాయా అని స్వచ్ఛంద సంస్థలు, గోపాల్ నగర్ కాలనీలా సంక్షేమ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. గత కొన్ని సంవత్సరాల నుండి కొనసాగుతున్న నిర్మాణలు కూల్చి వేస్తామని నోటీసు జరిచేశారు. అవి నోటీసుల వరకే పరిమితమవుతున్నాయి. కాగితాల వరకే మిగిలిపోతున్నాయి. స్వచ్ఛంద సంస్థలు, కాలనీల సంక్షేమ సంఘాలు సమావేశం నిర్వహించి కోర్టుకు తాజా పరిస్థితులను వివరించాలని నిర్ణయం తీసుకున్నారనీ తెలిసింది. నిర్మాణం చేపట్టెందుకు బిల్డర్ ల వద్ద డబ్బులు తీసుకొని జిహెచ్ఎంసి అధికారులు సహాయం చేస్తున్నట్లు సంఘాలు ఆరోపణలు చేస్తున్నాయి. మొక్కుబడిగా నిర్మాణం ఆపాలంటూ నోటీసు అతికించారు. నిరంతరంగా పనులు కొనసాగుతున్న అధికారులు కిమ్మనకుండా ఉండటం పరిపాటిగా మారింది.జిహెచ్ఎంసి యంత్రాంగం మాయాజాలం గోపాల్ నగర్ లో అక్రమ నిర్మాణాల తో అశాంతి...కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రధానంగా సర్కిల్లో కమిషనర్లు ఏమి పరిశీలిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏ గల్లీలో చూసిన ప్రభుత్వ స్థలాలలో వివాదాస్పద స్థలాలలో నిర్మాణాలు నింగికి



- గోపాల్ నగర్ రోడ్ నెంబర్ 17 బి ప్లాట్ నెంబర్ 38 బై 1
200 గజాలు స్థలం జి ప్లస్ 5 ఆపై పెంట్ హౌస్ సెట్ బ్యాక్ లు లేవు



-గోపాల్ నగర్ లో 9 బి ప్లాట్ నెంబర్ 46
300 గజాల స్థలంలో జి ప్లస్ 5 నిర్మాణం
ఆపై పెంట్ హౌస్ సెట్ బ్యాక్లు లేవు

ఎగుస్తున్నప్పటికీ వాటికి ఏ మీ అనుమతులు ఉన్నాయో కనీసం పరిశీలిస్తున్నారా అంటూ మండిపడుతున్నారు. నోటీసులు ఇచ్చాం తమ పని అయిపోయింది అంటూ టౌన్ ప్లానింగ్ అధికారులు చేతులెత్తిస్తున్నారు.

అడ్డగోలుగా నిర్మాణాలు జరుగుతున్న అధికారులు ఏం చేస్తున్నట్లు అని విస్మయం వ్యక్తం చేస్తున్నారు. జిహెచ్ఎంసి కూకట్ పల్లి యంత్రాంగం మాయాజాలం ఇంతింత కాదయా ఒకే పట్టణంలో రెండు విధాలుగా వ్యవహరిస్తూ... పట్టణ ప్రజలను నిలువు దోపిడీ చేస్తోందని, పలువురు బాధితులు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం అధికారులకు మొట్టికాయలు వేసిన తీరు మారడం లేదని అధికారులపై స్థానికులు మండిపడుతున్నారు.

అనుమతులు ఇవ్వడం ....గోపాల్ నగర్ , గోకుల్ ప్లాట్, లో వేలుస్తున అక్రమ నిర్మాణాలు కండ్లు లేని కబోదిలా టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యవహారం చూస్తుంటే ముచ్చటేస్తుంది.

అధికారులు మాత్రం వాటికి అనుమతులు ఇచ్చి చేతులు దుల్పేసుకోవడం హాస్యస్పదంగా ఉంది....

వసంతనగర్ డివిజన్ పరిధిలోని గోపాలనగర్



గోపాల్ నగర్ రోడ్ నెంబర్ 13 బి ప్లాట్ నెంబర్202 గజాలు 300 5 అంతస్తులు ఆపై పెంట్ హౌస్ ఆపై పెయింట్ వేయడం

ప్రాంతంలో అనధికార నిర్మాణాలు విపరీతంగా పెరుగుతున్నాయని స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 200 నుంచి 300 గజాల స్థలాల్లోనే ఐదు అంతస్తులు, పెంట్‌హౌస్‌లతో భారీ అపార్ట్‌మెంట్‌లు నిర్మిస్తూ మున్సిపల్ నిబంధనలను బహిరంగంగా ఉల్లంఘిస్తున్న ఘటనలు పెరిగిపోతున్నాయి. కనీసం సెట్‌బ్యాక్‌లు కూడా వదలకుండా నిర్మాణాలు చేపడుతూ నివాస భవనాల పేరుతో కమర్షియల్ భవనాల్లా అద్దెలకు ఇస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

ఇలాంటి అనధికార నిర్మాణాల వల్ల గోపాలనగర్ ప్రాంతంలో నీటి కొరత డ్రైనేజ్ సమస్యలు తీవ్రరూపం దాల్చాయి. స్థానిక ప్రజలు ప్రతిరోజూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, కొంతమంది ప్రభావశీలుల పేర్లు చెప్పుకుంటూ ఈ నిర్మాణాలు కొనసాగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీనివల్ల సంబంధిత మున్సిపల్ అధికారులు కూడా చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం చూపుతున్నారనే అనుమానాలు ప్రజల్లో పెరుగుతున్నాయి.

ఇటీవల ఒక ప్రముఖ నాయకుడిగా చెప్పుకుంటున్న వ్యక్తి అనధికార నిర్మాణాల వద్ద వసూళ్లు చేస్తున్నాడనే ఆరోపణలు కూడా స్థానికంగా వినిపిస్తున్నాయి. అలాగే కొంతమంది మున్సిపల్ సిబ్బందికి పెద్ద మొత్తంలో తాయిలాలు అందుతున్నాయనే చర్చలు ప్రజల్లో మరింత ఆందోళనకు దారితీస్తున్నాయి.

ఇది చాలదన్నట్లుగా, కొంతమంది తమకు పెద్దల పరిచయాలు ఉన్నాయని చెప్పుకుంటూ అధికారులపై ప్రభావం చూపుతున్నారని ప్రజల్లో చర్చ జరుగుతోంది. అందువల్ల మున్సిపల్ అధికారులు కూడా కొన్ని సందర్భాల్లో ఈ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం చూపుతున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



-గోపాల్ నగర్ రోడ్ నెంబర్ 2 బి ప్లాట్ నెంబర్ 635, స్థలం300 గజాలు 5 ఫ్లోర్ పైన పెంట్ హౌస్ అక్రమ భవనము

గత ప్రభుత్వ కాలంలో జరిగిన భూ కబ్జాల కారణంగా గోపాలనగర్‌లో ఉన్న పార్కు స్థలం ఇటీవలే ప్రజలకు తిరిగి లభించిన విషయం తెలిసిందే. అదే విధంగా ప్రస్తుతం జరుగుతున్న అనధికార నిర్మాణాలను కూడా కట్టడి చేయకపోతే భవిష్యత్తులో గోపాలనగర్ పరిస్థితి మరింత దారుణంగా మారే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కాబట్టి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజన , జోనల్ కమిషనర్ , తక్షణమే దృష్టి సారించి గోపాలనగర్‌లో జరుగుతున్న అనధికార నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే నీటి కొరత మరియు డ్రైనేజ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ఇంకా కొన్ని చోట్ల కనీసం మున్సిపల్ అనుమతులు లేకుండానే నిర్మాణాలు కొనసాగుతున్నాయి. కొంతమంది ఒకే మీటర్‌తో మొత్తం భవనానికి విద్యుత్ సరఫరా తీసుకుంటూ నిబంధనలను ఉల్లంఘిస్తున్న ఘటనలు కూడా గోపాలనగర్‌లో కనిపిస్తున్నాయి. ఇలాంటి అంశాలపై సంబంధిత శాఖలు వెంటనే దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

నాయకులు తల దూర్చడం ఏమిటి? కొంతమంది బడా బాబుల పేర్లు చెప్పుకొని అధికారులను బెదిరిస్తున్నారని ఆరోపణలు కూడా బలంగానే వినిపిస్తున్నాయి ఈ అక్రమ నిర్మాణాల వెనుక ఈ నేతలకు ఏమి సంబంధాలని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అధికారుల చేతివాటానికి నిదర్శనం అక్రమ నిర్మాణాలే నిలువెత్తు సాక్షాధారాలు రుజువు చేస్తున్నాయి.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అక్రమ నిర్మాణాలపై చొరవ చూపి విచారణ చేపడితే అసలు విషయం నిర్మాణాల వెనుక అసలు సూత్రధారులు ఎవరు అనే విషయాలు బయటపడుతుందని పలువురు కాలనీలా నివాసులు పేర్కొంటున్నారు.

# 21 న మా భగవతి విశాల్ జాగరణ్

- మా వైష్ణో దేవి మాతా జాగరణ్ మండల్

**భారతీయ వెలుగు, హైదరాబాద్, మార్చి 15:** సనాతన సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా, దైవిక రక్షణ, కుటుంబాల ఆశీర్వాదం కోసం ప్రేమ, కరుణ, భక్తి, ధర్మం వంటి విలువలను పెంపొందించేందుకు హైదరాబాద్, నాంపల్లి, ఎక్షిబిషన్ గ్రౌండ్స్ లో 2026, మార్చ్ 21 న "మా భగవతి విశాల్ జాగరణ్" ను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు మా వైష్ణో దేవి మాతా జాగరణ్ మండల్, హైదరాబాద్ కోర్ కమిటీ సభ్యులు రామ్ కిషన్ అగర్వాల్, అంజనీ కుమార్ అగర్వాల్, రాకేష్ నర్సింగ్‌పురియా, సంజయ్ అగర్వాల్, ధీరజ్ అగర్వాల్, మనీష్ అగర్వాల్, పురుషోత్తం అగర్వాల్, ముఖేష్ అగర్వాల్, రాకేష్ జలాన్, , సూర్యకమల్ జి పుత్రా, అంజనీ కుమార్ సరోగి, లు ప్రకటించారు. హైదరాబాద్, నాంపల్లి,



ఎక్షిబిషన్ గ్రౌండ్స్ లో ఆదివారం "మా భగవతి విశాల్ జాగరణ్" ఏర్పాట్లలో భాగంగా వారు భూమి పూజ నిర్వహించి అనంతరం జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మార్చ్ 21 న సాయంత్రం ఏడు గంటలకు ప్రముఖ వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం "మా భగవతి విశాల్ జాగరణ్" ప్రారంభమౌతుందని, జోధ్‌పూర్ కు చెందిన ప్రముఖ జాతీయవాద గాయకుడు ఛోటూ సింగ్ రావ్నా న్యూఢిల్లీ కు చెందిన ప్రముఖ భజన గాయకుడు సుమిత్ సైని, హైదరాబాద్‌కు చెందిన ప్రధాన భజన గాయకుడు భజన సామ్రాట్ మురారి దహిమా తదితరులు పూజలో భాగంగా భజనలు మరియు భక్తి గీతాలు ఆలపిస్తారని వారు తెలిపారు. సుమారు 20,000 మంది భక్తులు హాజరవుతారని, ఉచిత ప్రవేశం, ఫలహారాలు మరియు విందు, 'ప్రసాదం' జాగరణకు హాజరయ్యే భక్తులకు ఉచితంగా పంపిణీ చేయబడుతుందని వారు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రముఖులు తదితరులు హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందుతారని వారు తెలిపారు. తల్లి భగవతి ఆస్థానంలో అఖండ జ్యోతి, మహాసభ, అతీంద్రియ దర్శనం, భజన గంగా, మాత నిధి, తారా రాణి కథ, ఆర్తి వంటివి జరుగుతాయని, భక్తులందరూ తమ కుటుంబ సభ్యులతో, సన్నిహితులతో కలిసి వచ్చి తల్లి భగవతి ఆశీస్సులకు పాత్రులు అయి వారి జీవితాన్ని విజయవంతం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేసారు.

# ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు మోత రోహిత్ ముదిరాజ్



**భారతీయ వెలుగు,హైదరాబాద్, మార్చి 15:** ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు మోత రోహిత్ ముదిరాజ్ అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని ప్రభుత్వం తరపున అందజేసే రంజాన్ తోఫాలను జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబు ఆధ్వర్యంలో ఆదివారం కాచిగూడ లోని మస్తాన్ సాబ్ మజీద్ లో ముస్లింలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లింలకు మరిన్ని సంక్షేమ పథకాలు చేరువయ్యేలా కృషి చేస్తామన్నారు. అంబర్ పేట నియోజకవర్గంలో ప్రతి ముస్లిం కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు.

# వైశ్య అచీవర్స్ అవార్డ్స్ లోగోను వినియోగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం

## వైశ్య అచీవర్స్ అవార్డ్స్ వ్యవస్థాపకులు, చైర్మన్ రాజు మడిపడిగె



**భారతీయ వెలుగు,హైదరాబాద్, మార్చి 15:** వైశ్య అచీవర్స్ అవార్డ్స్ లోగోను కొంత మంది అనధికారికంగా వినియోగించడంపై ఆ సంస్థ వ్యవస్థాపకులు, చైర్మన్ రాజు మడిపడిగె తీవ్ర అభ్యంతరం తెలిపారు. వైశ్య అచీవర్స్ అవార్డ్స్ లోని కొంతమంది డైరెక్టర్లు సంస్థ నుంచి బయటకు వెళ్ళి సంస్థ పేరును, లోగోను అనధికారికంగా వినియోగిస్తూ తనపైనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. నరేష్ మేడ, డాక్టర్ నీలిమ, డాక్టర్ కళ్యాణి గుడుగుంట్ల, శివకుమార్ పబ్బిశెట్టి, సునీల్ మాథంశెట్టి, ఆనంద్ వుప్పుగండ్ల, సంతోష్ చేగు, డాక్టర్ జగన్నాథ్ జైన, సతీష్ యెల్లో, అనూఫ్ కుమార్ లు వైశ్య అచీవర్స్ అవార్డ్స్ (విఎఎ) బ్రాండ్ లోగోను, విఏఏ పేరును తమ అనుమతి లేకుండా వినియోగిస్తున్నారని, అలాంటి వారిపట్ల సభ్యులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. సంస్థకు తామే కొత్త యాజమాన్యమని తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను, వాటాదారులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయమై అనధికారికంగా లోగోను వినియోగిస్తున్న 10 మందిపై నార్సింగి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వైశ్య అచీవర్స్ అవార్డుల పేరుతో రాబోయే రోజుల్లో వీరు చేపట్టే కార్యక్రమాలపై స్టే విధించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లోగోను తమ అనుమతి లేకుండా వినియోగిస్తే వారిపై చట్టపరంగా, న్యాయపరంగా తగు చర్యలు తీసుకుంటామని రాజు మడిపడిగె హెచ్చరించారు.

# ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి







**జహీరాబాద్ భారతీయ వెలుగు ప్రతినిధి మార్చి15:** జహీరాబాద్ మండలంలోని మధులై తండాలో ఆదివారం నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి ప్రారంభించారు. లబ్ధిదారుడి కుటుంబం ఘనంగా సన్మానించారు. ఆ గ్రామ ప్రజలతో రాష్ట్రసెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్ గిరిధర్ రెడ్డి. మాట్లాడుతూ సొంత ఇంటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, మరిన్ని అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను అందించేందుకు కృషి చేస్తామని అన్నారు.ఈకార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి,గ్రామ సర్పంచ్ చందర్ పవార్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి,సీనియర్ నాయకులు జుబేర్ పటేల్,భీమ్ సింగ్ పవార్,విఠల్ పవార్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జెమినీలో సరికొత్త కామెడీ షో 'మాస్ జాతర కూకట్పల్లి నెక్సస్ మాల్ లో ప్రారంభం..



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
తెలుగు బుల్లితెర ప్రేక్షకులకు సరికొత్త వినోదాన్ని అందించేందుకు జెమినీ టీవీ సిద్ధమైంది. 'మాస్ జాతర' పేరుతో రూపొందించిన ఈ మెగా వీకెండ్ కామెడీ షోను ఆదివారం కూకట్పల్లి లోని నెక్సస్ మాల్‌లో సినీ తారలు, కమెడియన్ల సందడి మధ్య ఘనంగా ప్రారంభమైంది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్లు, కళాకారులతో కూడిన ఈ వినూత్న స్కిట్ కాంపిటీషన్ ప్రతి శని, ఆదివారాల్లో రాత్రి తొమ్మిది గంటలకు ప్రసారం కానుంది. నవదీప్, జానీ మాస్టర్, బిందు మాధవి జడ్జీలుగా వ్యవహరిస్తున్న ఈ షోకు దీపికా పిల్లి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. వీకెండ్ ఈవెనింగ్ వేళల్లో కడుపుబ్బా నవ్వించడమే లక్ష్యంగా కళాకారులు అందించే వినోదాల విందు ఈ 'మాస్ జాతర. ఇది కేవలం పోటీ మాత్రమే కాదు, ఇదొక హాస్యపు వేడుక. ప్రతి ఇంటా నవ్వులు కురిపించేందుకు జెమినీ టీవీ ఈ మెగా వీకెండ్ షోను మన ముందుకు తెచ్చింది. నిన్నటి వరకు స్మార్ట్ ఫోన్ తెరలకే పరిమితమైన ప్రతిభ, ఇకపై బుల్లితెరపై విశ్వరూపం చూపిస్తూ మీ వీకెండ్స్‌ను 'మాస్' లెవల్‌లో ఎంటర్టైన్ చేయనుంది!
నవ్వుల జల్లులు కురిపిస్తూ హై-ఎనర్జీ వినోదాన్ని పంచే ఈ షో ప్రతి శని, ఆదివారం ప్రసారం కానుంది.

## నిజాంపేట్ లో దగ్గుపాటి వెంకటేష్ గృహప్రవేష వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
నిజాంపేట్ డబుల్ బెడ్ రూమ్ సైట్ లో నిర్వహించిన దగ్గుబాటి వెంకటేష్ నూతన గృహ ప్రవేశ వేడుకలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దగ్గుబాటి వెంకటేష్ దంపతులను మర్యాదపూర్వకంగా అభినందించి శు భాకాంక్షలు తెలియజేశారు.నూతన గృహంలో కుటుంబ సభ్యులు సుఖశాంతులతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. వారి ఆహ్వానాన్ని మన్నించి కార్యక్రమంలో పాల్గొన్నందుకు దగ్గుబాటి వెంకటేష్ వడ్డేపల్లి రాజేశ్వర రావునీ శాలువాతో సన్మానించి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## అల్లాపూర్ చౌరస్తాలో ఘనంగా ఇఫ్తార్ విందు కార్యక్రమం...

» ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ ...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ మన్సూర్ ఆధ్వర్యంలో అల్లాపూర్ చౌరస్తాలో ఇఫ్తార్ విందు శనివారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఒమన్ సోహార్ నగరంలో డ్రోన్ దాడి ఇద్దరు భారతీయులు మృతి

ఒమన్‌లోని సోహార్ నగరంలో జరిగిన డ్రోన్ దాడిలో ఇద్దరు భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. మరో 11 మందికి గాయాలు కాగా.. వీరిలో 10 మంది భారతీయులేనని సమాచారం. ఐదుగురు ప్రస్తుతం చికిత్స తీసుకుంటున్నారని భారత విదేశాంగ వెల్లడించింది. వీరిలో ఎవరికీ ప్రాణాపాయం లేదని పేర్కొంది. మిగతా బాధితులు డిశ్చార్జి అయినట్లు తెలిపింది. సంబంధిత కంపెనీతోపాటు స్థానిక అధికారులతో టచ్‌లో ఉన్నామని, వారికి అవసరమైన సాయం అందిస్తున్నామని తెలిపింది. యుద్ధం మొదలైన తర్వాత పశ్చిమాసియా నుంచి 1.50లక్షల మంది స్వదేశానికి వచ్చినట్లు భారత విదేశాంగ శాఖ సంయుక్త కార్యదర్శి (గల్ఫ్ విభాగం) అసీం మహాజన్ వెల్లడించారు. డ్రోన్ దాడి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను మాత్రం ఆయన తెలపలేదు. ఒమన్ న్యూస్ ఏజెన్సీ ప్రకారం.. సోహార్‌లో రెండు డ్రోన్ దాడులు జరిగాయి. ఇందులో ఒకటి అల్ అవీ ఇండస్ట్రియల్ జోన్‌ను తాకింది.
ఇక్కడ పనిచేసే ప్రవాసుల్లో ఇద్దరు మృతిచెందినట్లు పేర్కొంది. తాజా ఘటనతో పశ్చిమాసియా ఘర్షణల్లో ప్రాణాలు కోల్పోయిన భారతీయుల సంఖ్య ఐదుకి చేరినట్లయ్యింది. అయితే, ఒమన్‌లో మాత్రం ఇదే తొలిసారి. అంతకుముందు మర్చంట్ నౌకల్లో జరిగిన దాడుల్లో ముగ్గురు భారతీయులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

# బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఇనిస్ట్యూట్ వారి సౌజన్యంతో కెపిహెచ్బి కాలనీలో వైద్య శిబిరం...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కేపిహెచ్బి కాలనీ సిక్స్ పేస్ సీనియర్ సిటిజన్ బిల్డింగ్ వద్ద బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఇనిస్ట్యూట్ వారి సౌజన్యంతో కెపిహెచ్బి కాలనీ కీర్తిశేషులు మందలపు రోజా రాణి జ్ఞాపకార్థం రోజా రాణి భర్త కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి సుమారుగా 300 మంది స్త్రీ పురుషులు పాల్గొని స్క్రీనింగ్ చేయించుకున్నారు. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ మందలపు సాయిబాబు చౌదరి గత ఒకటిన్నర సంవత్సరంగా బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఇనిస్ట్యూట్ వారి సహకారంతో కేపీహెచ్బీ కాలనీ పరిసర ప్రాంతాల్లో ఎన్నో మెడికల్ క్యాంప్ నిర్వహించారని ప్రజా ఆరోగ్య విషయంలో ప్రజా సమస్యలపై చురుకైన పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు క్యాన్సర్ మహమ్మారి పెద్ద ఎత్తున విరుచుకుపడుతుందని దానిని అరికట్టాలంటే ప్రాథమికంగా క్యాన్సర్ క్లీనింగ్ ద్వారా తెలుసుకొని తగు చర్యలు



తీసుకోవాలని తెలియజేశారు. రాబోయే రోజుల్లో కూకట్పల్లి నియోజకవర్గం అంతట బసవతారకం వారి క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు చేయించే విధంగా చర్యలు తీసుకుంటారని తెలియజేశారు. ఈ సందర్భంగా సాయిబాబు చౌదరి మాట్లాడుతూ క్యాన్సర్ మహమ్మారి పెరుగుతుందని ,మారుతున్న మన జీవన విధానాల వల్ల ప్లాస్టిక్ మన జీవితంలో భాగం అయినందువల్ల క్యాన్సర్ మహమ్మారి కోరలు చాస్తుందని, దానిని నివారించాలి అంటే స్క్రీనింగ్ ద్వారా మనం ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకోవాలని ఒకవేళ క్యాన్సర్ లక్షణాలు కనిపించినట్లయితే వెంటనే డాక్టర్ సూచనల మేరకు మందులు వాడితే తగ్గిపోతుందని అంతేకాకుండా, క్యాన్సర్ రాకుండా 15 సంవత్సరాల వయసు నుంచి 35 సంవత్సరాల వయసు వరకు ప్రివెంటు వ్యాక్సిన్స్ ఉన్నాయని అవి వేయించుకోవడం ద్వారా గా క్యాన్సర్ రాకుండా అరికట్టవచ్చని ప్రతి వ్యక్తి అవేర్నెస్ ద్వారా క్యాన్సర్ని అరికట్టవచ్చని సాయిబాబా చౌదరి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిక్స్ ఫ్లేస్ సీనియర్ సిటిజన్ ప్రెసిడెంట్ శివ శంకర్ రెడ్డి, సుబ్బరాజు, లక్ష్మీ రెడ్డి మాట్లాడుతూ సాయిబాబా చౌదరి సమాజ హితమైన కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. ఎల్లవేళలా ప్రజల్లో తిరుగుతూ ప్రజా సమస్యలపై పోరాడుతున్నారని కొనియాడారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు విజయ్ కుమార్ చౌదరి, రామారావు, కోటేశ్వరరావు, అప్పారావు, సాంబశివారెడ్డి, భానుమతి, తిరుమలమ్మ, రామకృష్ణ, బివి సుబ్బరాజు, జూంం బోస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాలి బాలాజీ, కొప్పిశెట్టి దినేష్ కుమార్, గంధం రాజు,కాజా నవీన్, చిలుకూరి గోవిందరాజు, రామ్, గంగాధర్, దత్తు, నైన్ యాడ్స్ లక్ష్మణ్, లెక్చరర్ శ్రీనివాస్, జయప్రకాష్, శ్రీనివాస్, సత్యనారాయణ, శ్రీనాథ్, తేజ, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేదకు... ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం నిరంతర ప్రక్రియ
- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి

**గజ్వేల్ మార్చి 15, భారతీయ వెలుగు**
అర్హులైన ప్రతి పేదకు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు వర్తింపజేస్తుండగా, రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం నిరంతర ప్రక్రియని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని క్యాసారంలో ఇందిరమ్మ గృహాన్ని లబ్ధిదారులతో కలిసి ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరీ చేస్తుండగా, ఆరు గ్యారెంటీలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ అవసరాలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ సరఫరా, రూ 500



కే వంట గ్యాస్ సిలిండర్ పంపిణీ, రేషన్ కార్డు మంజూరితో పాటు సన్న బియ్యం అందజేత తదితర పథకాలు వర్తింపజేస్తున్నట్లు గుర్తు చేశారు. ముఖ్యంగా గజ్వేల్ నియోజకవర్గానికి 35 వేల ఇండ్లను మంజూరు చేయగా, అందులో 80 శాతం మంది లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నట్లు తెలిపారు. లబ్ధిదారుల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని బిల్లులు చెల్లిస్తుండగా, ఇందులో ఎలాంటి మధ్య దళారీలు ఉండరని చెప్పారు. సొంత స్థలం ఉన్న పేదలు నేరుగా సంప్రదిస్తే ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేస్తామని పేర్కొన్నారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రూ 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా, సన్నధాన్యానికి రూ 500 బోనస్, పేదలకు రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ తదితర సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. స్థానిక సమస్యలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధికి పెద్దపీట వేస్తుండగా, అన్ని పంచాయతీలకు ప్రభుత్వం నిధులు మంజూరీ చేసిందని వివరించారు. ఈ కార్యక్రమంలో నేతలు నాయిని యాదగిరి, కొండల్ రెడ్డి, మహేష్, గుంటుకు శ్రీనివాస్, నక్కరాములు గౌడ్, నేత నాగరాజు, అభిషేక్ రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వాలి

- కార్మికులకు వేతనాలు ఇవ్వకుంటే సమ్మెలోకి వెళ్తాం

**భారతీయ వెలుగు సంగారెడ్డి మార్చ్ 15**
మున్సిపల్ లో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వాలని మున్సిపల్ కార్మికులందరికీ పర్మనెంట్ చేయాలని ఆలోపు కార్మికులందరికీ పెరిగిన 1000 రూ, వేతనం వాటర్ సప్లై, బిల్ కలెక్టర్,ఆఫీసులో స్టాప్ కు, ఎలక్ట్రిషన్, కార్మికులందరికీ అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం, యాదగిరి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈరోజు స్థానిక సుందరయ్య భవన్లో కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగింది
ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం, యాదగిరి మాట్లాడుతూ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వాలని వేతనాలు రాక అనేక మంది కార్మిక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు మున్సిపల్ కార్మికులకు వేతనాలు ఇవ్వకపోతే సమ్మెలోకి వెళ్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు




మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులుగా అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనంతో కార్మికులు పనిచేస్తున్న ,వీరి శ్రమను ప్రభుత్వలు గుర్తించక పోగ , ఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న మునిసిపల్ కార్మికులకు అన్యాయం చేయడం జరుగుతుందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మునిసిపాలిటీల్లో పని చేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, రెండో పి ఆర్ సి లో కనీస వేతన 26,000 రూపాయలతో పాటు కేటగిరీలవారిగా వేతనాలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగుల వాలే మునిసిపల్ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులకు ణూ అమలు చేయాలని,
కార్మికులు చనిపోతే మట్టి ఖర్చులు నిమిత్తం 30 వేలు ఇవ్వాలని తక్షణ సాయంగా ఆ కుటుంబానికి అదుకోవాలని ఆదుకోవాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు
కార్మికులందరికీ తప్పనిసరిగా సబ్బులు, బట్టలు, కొబ్బరి నూనె,షులు ఇతర సామాగ్రిని అందించాలని, వివిధ విభాగాలలో పనిచేస్తున్న విభాగాల్లో చదువు మరియు వృత్తి నైపుణ్యాన్ని గుర్తించి డ్రైవర్లుగా, సానిటరీ ఇన్స్పెక్టర్ గా కంప్యూటర్ ఆపరేటర్లు,గా మొదటి ప్రాధాన్యతనిచ్చి ప్రమోషన్లు కల్పించాలని,ప్రమాదాల్లో మరణించిన కార్మికులకు 25 లక్షల బీమా చేపించాలి. పిఎఫ్ , ఈఎస్ఐ డబ్బులు కార్మికుల ఖాతాలలో కొన్ని మునిసిపాలిటీలలో జమ చేయడం లేదని మున్సిపాలిటీ (అధికారులు) బాద్యులపై చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలకు, అనారోగ్యాలకి గురైన మున్సిపల్ కార్మికులకు ఈఎస్ఐ వైద్య సాయం అందించడం లేదు మెరుగైన వైద్యం అందించాలని వారు డిమాండ్ చేశారు. పెరిగిన వెయ్యి రూపాయలు కార్మికులందరికీ వర్తింపజేయాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు లేనిపక్షంలో పోరాటం నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు
కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు యాదగిరి, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ నరసమ్మ రాజేష్ నర్సింలు రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## ముబారక్‌పూర్--ఏ, వెల్టూర్, కొనాపూర్, నాగసన్‌పల్లి గ్రామాల్లో రూ. 29 లక్షతో సీసీ రోడ్లకు శంకుస్థాపన ----- ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు

**భారతీయ వెలుగు సంగారెడ్డి మార్చ్ 15**
సదాశివపేట మండలంలోని ముబారక్‌పూర్--ఏ, వెల్టూర్, కొనాపూర్, నాగసన్‌పల్లి గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (NREGS) నిధుల ద్వారా చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు శంకుస్థాపన చేశారు. గ్రామాల అభివృద్ధికి ఈ రోడ్లు ఎంతో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు.

పనులు ప్రారంభమైన గ్రామాల వివరాలు:

- **ముబారక్‌పూర్--ఏ -- రూ. 7 లక్షలు**
- **వెల్టూర్ -- రూ. 8 లక్షలు**
- **కొనాపూర్ -- రూ. 8 లక్షలు**
- **నాగసన్‌పల్లి -- రూ. 6 లక్షలు**

ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారికి డప్పు చప్పులతో ఘన స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు కార్యక్రమానికి హాజరై తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.
అనంతరం కొనాపూర్ గ్రామానికి చెందిన వార్డ్ సభ్యులు ఆశం, ఆదిల్ ఇద్దరూ గ్రామ సర్పంచ్ అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారి నాయకత్వంలో పనిచేయాలని నిర్ణయించుకొని బీఆర్ఎస్



పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల వరకు మాత్రమే పార్టీలు, రాజకీయాలు ఉంటాయని, ఆ తర్వాత ప్రజలు గెలిపించిన ప్రతినిధులు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు. సర్పంచులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి గ్రామాల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అలాగే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన అనేక వాగ్దానాలు ఇప్పటికీ అమలు కాలేదని అన్నారు. ఉచిత హామీలు, పెద్ద పెద్ద వాగ్దానాలు చేసి ప్రజలను నమ్మించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, కానీ ప్రస్తుతం ఏ వర్గాల ప్రజలు కూడా సంతోషంగా లేరని వ్యాఖ్యానించారు.
రాబోయే రోజుల్లో ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు విశ్వాసం వ్యక్తం చేశారు.
కార్యక్రమంలో పాల్గొన్న వారిలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడిల సుధీర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ ,ఏఈ కోటేశ్వరరావు, ముబారక్ పూర్ సర్పంచ్ నవీన్ కుమార్, కోనాపూర్ సర్పంచ్ అనిల్ రెడ్డి, వెల్టూర్ సర్పంచ్ తోట కిష్టయ్య, మాజీ సర్పంచు కిష్టారెడ్డి, సర్పంచ్ లక్ష్మారెడ్డి, నాగసన్ పల్లి సర్పంచ్ రవికుమార్ ,మాజీ సర్పంచ్ శేఖర్ ,నల్లల కుమార్ ,గడ్డమిది సత్యనారాయణ ,దశరథ్ మాణిక్ రెడ్డి ,నాయకులు శంభు ,ప్రసాద్ ,హుస్సేన్, శివకుమార్ ,రాందాస్ ,శ్రీనివాస్ ,పండరి ,దేవయ్య ఆంజనేయులు ,రవికుమార్ ,జాఫర్ ఆయాగ్రామల కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ గట్టు మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవం

**భారతీయ వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట మార్చి 15**

కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం మల్లన్నపల్లి -- రాచపల్లి గ్రామాల పరిధిలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహించిన సంప్రదాయ మల్లన్న పట్నాలు, కళ్యాణ మహోత్సవం, అగ్నిగుండాలు కార్యక్రమాలు ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ప్రతి సంవత్సరం ఎంతో వైభవంగా జరిగే ఈ మహోత్సవాలకు ఈసారి కూడా భారీగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ వేడుకలకు హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దేవాలయానికి విచ్చేసిన వొడితల ప్రణవ్ బాబుకు మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ పసునూటి శ్రీనివాస్, ఆలయ ఒగ్గు పూజారులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు భక్తులు సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. పూర్ణకుంభంతో ఆహ్వానించి శాలువా కప్పి



పుష్పగుచ్ఛాలు అందజేసి సత్కరించారు. గ్రామ మహిళలు హారతులతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ఆచార సంప్రదాయాల ప్రకారం పూజారులు వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ బాబు కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కళ్యాణోత్సవాన్ని తిలకించి భక్తి భావంతో పాల్గొన్నారు.

అలాగే మల్లన్న పట్నాల కార్యక్రమం ఎంతో



వైభవంగా సాగింది. ఒగ్గు పూజారులు సంప్రదాయ వేషధారణలో మల్లన్న స్వామి మహిమలను వివరిస్తూ గాన కార్యక్రమాలు నిర్వహించారు. మల్లన్న చరిత్ర, మహిమలను వివరించే ఒగ్గు కథలు వినిపించడంతో భక్తులు ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు. తెలంగాణ ప్రాంతంలో మల్లన్న పట్నాలు ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉండగా, ఈ ప్రాంతంలో ఈ సంప్రదాయం ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతూ వస్తోంది.

ఈ సందర్భంగా నిర్వహించిన అగ్నిగుండాలు కార్యక్రమం భక్తుల్ని ఆకట్టుకుంది. భక్తులు తమ మొక్కులు తీర్చుకోవడానికి అగ్నిగుండాల్లో నడుచుకుంటూ స్వామివారిపై తమ భక్తిని వ్యక్తం



చేశారు. ఈ కార్యక్రమాన్ని చూసేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చారు. అగ్నిగుండాల కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ప్రశాంతంగా నిర్వహించబడింది.

ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ బాబు మాట్లాడుతూ మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. తెలంగాణ గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు మల్లన్న పట్నాలు ప్రతీకగా నిలుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐక్యతను పెంపొందించడమే కాకుండా ప్రజల్లో భక్తి భావాన్ని మరింత బలపరుస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా సామాజిక ఐక్యతకు ప్రతీకలుగా నిలుస్తాయని ఆయన అన్నారు. ఈ దేవాలయ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని, భక్తులకు అవసరమైన సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు.

ఈ వేడుకలకు భారీగా భక్తులు తరలివచ్చిన నేపథ్యంలో దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు తాగునీరు, అన్నప్రసాదం, కూర్చునే సౌకర్యాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు గ్రామ యువకులు సేవా కార్యక్రమాలలో పాల్గొని సహకరించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను కూడా ప్రత్యేకంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ పసునూటి శ్రీనివాస్, ఆలయ ఒగ్గు పూజారులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మొత్తం కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా కొనసాగి భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తింది.

## ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన నర్సాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రజెంట్ మార్చి 15**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయితే నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా నిరుపేదలకు ఇండ్లు నిర్మిస్తామని ఇచ్చిన హామీ మేరకు నిరుపేదలకు సొంతింటి కల నెరవేరుస్తుందని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ఉప్పులింగాపూర్ లంబాడి తండా గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమానికి రాజి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహప్రవేశం చేసిన అనంతరం ఆయన పత్రిక



మిత్రులతో మాట్లాడుతూ.. నర్సాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందన్నారు, వెల్దుర్తి మండలం లో పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం నిధులు కేటాయించిందని పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి,సర్పంచ్ ఫోరం జిల్లా ఉపాధ్యక్షురాలు సంధ్య రామకృష్ణారావు తాజా మాజీ ఎంపీపీ సుధాకర్ గౌడ్, సీనియర్ నాయకులు కుక్కునూరు వెంకటరెడ్డి తలారి అన్వేష్ శేఖర్ గౌడ్ దుర్గా గౌడ్ శేరిల్లా బంజ రవి ఎల్కపల్లి శివలింగం గుత్తి కిషన్ సిద్ధిరాములు వివిధ గ్రామాల చెందిన సర్పంచులు పాల్గొన్నారు

# శివాలయ నిర్మాణానికి ఘనంగా శ్రీకారం

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట మార్చి 15**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామంలో గ్రామస్తుల ఆధ్యాత్మిక ఆకాంక్షలకు ప్రతీకగా నూతన శివాలయ నిర్మాణానికి ఆదివారం ఘనంగా శ్రీకారం చుట్టారు. సుమారు 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఈ ఆలయ నిర్మాణ పనులను ప్రత్యేక పూజలు, వేద మంత్రోచ్చారణల మధ్య ప్రారంభించారు. గ్రామ ప్రజల చిరకాల స్వప్నంగా భావించిన ఈ శివాలయ నిర్మాణం ప్రారంభమవడంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

ఈ సందర్భంగా విలాసాగర్ గ్రామ అర్చకులు సముద్రాల కిషోరాచార్య, హర్ష, శ్రీకాంత్ల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు నిర్వహించి భూమిపూజ చేసి ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించారు. పూజా కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివపార్వతుల ఆశీస్సులు పొందారు. ఆలయ నిర్మాణం సజావుగా సాగాలని, గ్రామానికి శాంతి, సమృద్ధి కలగాలని పూజారులు ప్రార్థనలు చేశారు.

ఈ సందర్భంగా నూతన ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు తిప్పారపు బాబురావు, గ్రామ సర్పంచ్ గరిగంటి శ్రీధర్ మాట్లాడుతూ విలాసాగర్ గ్రామ ప్రజలు ఎంతోకాలంగా శివాలయ నిర్మాణం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. గ్రామ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నేడు ప్రత్యేక పూజలతో ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం ఎంతో ఆనందకరమైన విషయమని పేర్కొన్నారు.



ఆలయ నిర్మాణానికి గ్రామ వాస్తవ్యులు, స్థలదాతలు రేగేళ్ల శివశంకర వరప్రసాద్ -- స్రవంతి దంపతులు తమ స్థలాన్ని అందించడం ద్వారా గొప్ప సేవ చేశారని వారు తెలిపారు. వారి సహకారంతో పాటు గ్రామ ప్రజలు, దాతల సహాయ సహకారాలతో ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందని చెప్పారు. భగవంతుడైన పరమేశ్వరుడి ఆశీస్సులతో ఎలాంటి ఆటంకాలు లేకుండా ఆలయ నిర్మాణాన్ని నిర్ణయించిన సమయానికి పూర్తి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.

గ్రామంలోని భక్తులు ఇప్పటికే తమకు తోచిన విధంగా ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారని, ఆలయ నిర్మాణం పూర్తయ్యే వరకు అందరి సహకారం అవసరమని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. కుల మతాలకు అతీతంగా గ్రామ ప్రజలందరూ కలిసికట్టుగా శ్రమించి ఆలయ నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. గ్రామ అభివృద్ధికి, ఆధ్యాత్మిక పురోగతికి ఈ



ఆలయం కేంద్రంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఆలయ నిర్మాణం కోసం కమిటీ ఆధ్వర్యంలో చందాలు సేకరిస్తున్నామని, గ్రామస్తులు మాత్రమే కాకుండా ఇతర ప్రాంతాల భక్తులు కూడా తమకు తోచిన విధంగా ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలనుకునే దాతలు నేరుగా కమిటీ సభ్యులను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, దాతలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజల అనంతరం ప్రసాదాలను పంపిణీ చేసి కార్యక్రమాన్ని ముగించారు. విలాసాగర్ గ్రామంలో నూతన శివాలయ నిర్మాణం ప్రారంభం కావడం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని కలిగించింది.

## తమిళనాడు తరహాలో తెలంగాణలో కూడా జర్నలిస్టులకు సంక్షేమ చర్యలు చేపట్టాలి



**హైదరాబాద్ : మార్చ్ 15 / భారతీయ వెలుగు ప్రతినిధి.**

మార్చి 13, 2026న ఎం.కే స్టాలిన్ జర్నలిస్టుల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయాలు ప్రశంసనీయమైనవి. తమిళనాడులో పదవీ విరమణ పొందిన జర్నలిస్టుల నెలవారీ పెన్షన్‌ను ?12,000 నుండి ?15,000కు పెంచడం, మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు కుటుంబ పెన్షన్‌ను ?6,000 నుండి ?7,500కు పెంచడం వంటి నిర్ణయాలు జర్నలిస్టు సమాజానికి పెద్ద ఊరటగా నిలిచాయి.అదేవిధంగా గుర్తింపు కార్డులు కలిగిన జర్నలిస్టులందరినీ ముఖ్యమంత్రి సమగ్ర వైద్య బీమా పథకం పరిధిలోకి తీసుకురావడం, చెంగల్పట్టు జిల్లాలో జర్నలిస్టులకు గృహ స్థలాలు కేటాయించేందుకు చర్యలు చేపట్టడం కూడా అభినందనీయం.ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని హైదరాబాద్ ప్రెస్ క్లబ్ కమిటీ విజ్ఞప్తి చేస్తోంది.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు జర్నలిస్టుల సమస్యలను గుర్తించి, పెన్షన్ పెంపు, కుటుంబ పెన్షన్, వైద్య బీమా, గృహవసతి వంటి అంశాల్లో తమిళనాడు తరహాలో సంక్షేమ చర్యలు చేపట్టాలని కోరుతున్నాము.

జర్నలిస్టులు ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా పనిచేస్తూ సమాజానికి సేవలందిస్తున్నారు. వారి సంక్షేమాన్ని ప్రభుత్వం ప్రాధాన్యతగా తీసుకుని తగిన నిర్ణయాలు తీసుకోవాలని హైదరాబాద్ ప్రెస్ క్లబ్ కమిటీ తరఫున విజ్ఞప్తి చేస్తున్నాము.

# మనస్తాపంతో రైలు కింద పడి వ్యక్తి మృతి

**జమ్మికుంట, మార్చి 15 (భారతీయ వెలుగు ):**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వ్యక్తి రైలు కింద పడి మృతి చెందిన ఘటన ఆదివారం సాయంత్రం వెలుగుచూసింది.

స్థానికులు మరియు రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జమ్మికుంట పట్టణానికి సమీపంలోని కొత్తపల్లి ప్రాంతానికి చెందిన వడ్లకొండ విజయ్ కృష్ణ (40) అరటి పండ్లు అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషిస్తూ జీవనం సాగించేవారు. కొంతకాలంగా



ఆయన తీవ్ర మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులు ఆయనను పలుమార్లు సైకియాట్రిస్ట్ వద్దకు తీసుకెళ్లి చికిత్స చేయించగా, వైద్యుల సూచనల మేరకు మందులు కూడా వాడుతున్నారని సమాచారం. అయితే అనారోగ్యం పూర్తిగా తగ్గకపోవడంతో విజయ్ కృష్ణ తీవ్ర మనస్తాపానికి గురైనట్లు తెలిసింది. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం జమ్మికుంట రైల్వే ఫ్లైఓవర్ సమీపంలో వెళ్తున్న కేపీసీసీ గూడ్స్ రైలు కింద పడి ఆయన ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటనను గమనించిన స్థానికులు వెంటనే రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న రామగుండం ప్రభుత్వ రైల్వే పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించే ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు రామగుండం ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జి. తిరుపతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మృతుడికి భార్య, పిల్లలు ఉన్నట్లు సమాచారం. కుటుంబ పోషకుడిని కోల్పోవడంతో వారి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఈ ఘటనతో కొత్తపల్లి ప్రాంతంలో కూడా విషాద ఛాయలు అలుముకున్నాయి.


# పవిత్రమైన రంజాన్ మాసం సమాజలో ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయి..

**-రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**
**-ఇఫ్తార్ విందుకు హాజరైన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**భారతీయ వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి:**

పవిత్ర మాసమైన రంజాన్ నెలలో ఉపవాసం, ప్రార్థనలు, దానం వంటి ఆధ్యాత్మిక విలువలు సమాజానికి ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో ఆదివారం సాయంత్రం పీసీసీ, వర్కింగ్ ప్రెసిడెంట్, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఏర్పాటు చేసిన ఇఫ్తార్





విందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ఉపవాసం, ప్రార్థనలు, దానం వంటి ఆధ్యాత్మిక భావం పెరుగుతుందన్నారు. అన్నారు. దామోదర్ రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్రంలో అన్ని మతాలు, వర్గాల ప్రజలు పరస్పర గౌరవంతో కలిసి జీవించడం తెలంగాణ ప్రత్యేకత అని తెలిపారు. రంజాన్ మాసం శాంతి, సౌభ్రాతృత్వం, సుసంపన్నతను తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. ఇఫ్తార్ ఏర్పాటు చేసిన జగ్గారెడ్డిని మంత్రులు అభినందించారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
సోమవారం మార్చి 16, 2026

# మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్‌కు ఘన స్వాగతం -- సన్మానం

**భారతీయ వెలుగు ప్రతినిధి, జమ్మికుంట:**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 14వ వార్డును సందర్శించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)కు స్థానికులు ఘన స్వాగతం పలికి సన్మానించారు.



ఈ కార్యక్రమంలో భాగంగా 14వ వార్డు పర్యటనకు విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్‌ను స్థానిక నాయకులు జక్కే రవీందర్, జక్కే ప్రేమ్ తమ నివాసానికి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. అనంతరం చైర్మన్‌కు శాలువా కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు, స్థానిక యువకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.
ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నందుకు స్థానిక ప్రజలు చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్‌ను అభినందించారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను వినడం, వెంటనే అధికారులకు సూచనలు ఇవ్వడం వంటి చర్యలు తీసుకుంటుండటం అభినందనీయమని పలువురు తెలిపారు.
ఈ సందర్భంగా చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రతి వార్డులో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటికి త్వరితగతిన పరిష్కారం చూపించడం లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. పట్టణంలో తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.
అదేవిధంగా ప్రజల సహకారం లేకుండా పట్టణ అభివృద్ధి సాధ్యం కాదని, ప్రతి వార్డు ప్రజలు మున్సిపాలిటీతో కలిసి పనిచేస్తే మరింత వేగంగా అభివృద్ధి సాధించవచ్చని ఆయన అన్నారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేస్తే వాటిని పరిష్కరించేందుకు మున్సిపాలిటీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు.
ఈ సందర్భంగా వార్డు ప్రజలు తమ ప్రాంతానికి సంబంధించిన కొన్ని సమస్యలను కూడా చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. వాటిని పరిశీలించిన చైర్మన్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జక్కే రవీందర్, జక్కే ప్రేమ్, స్థానిక నాయకులు, వార్డు ప్రజలు, యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికతో గ్రామ సమస్యలకు చెక్..!

**– గ్రామ సర్పంచ్ కలువల సంపత్, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఉపసర్పంచ్ పాకాల నారాయణ రెడ్డి**
**– సానిటేషన్, వాటర్ సప్లై, విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు**

**భారతీయ వెలుగు ప్రతినిధి:**
గ్రామాల్లో ప్రజలకు అవసరమైన కనీస సౌకర్యాలను మెరుగుపర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలో సమస్యలను పరిష్కరించే దిశగా ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు గ్రామ సర్పంచ్ కలువల సంపత్ మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్ తెలిపారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా గ్రామంలోని పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి విద్యుత్ దీపాల నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని వారు పేర్కొన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ




డ్రైవ్‌లో భాగంగా గ్రామంలో డ్రైనేజ్‌లను శుభ్రపరచడం, ఖాళీ స్థలాల్లో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, ఇంటింటా చెత్త సేకరణను క్రమబద్ధీకరించడం, రోడ్ల మరమ్మతులు చేయడం, వీధి దీపాలను అమర్చడం మరియు పనిచేయని లైట్లను మరమ్మతు చేయడం వంటి పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు.
గ్రామ ప్రజల ఆరోగ్యకరమైన జీవనానికి పారిశుధ్యం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, గ్రామంలోని ప్రతి వార్డులో సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు మరియు సిబ్బంది కృషి చేస్తున్నారని తెలిపారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా అమలయ్యేందుకు ప్రజలు కూడా చురుకుగా సహకరించాలని సర్పంచ్ కలువల సంపత్ కోరారు.
అదేవిధంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతం చేయడంలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఉపసర్పంచ్ పాకాల నారాయణ రెడ్డి సూచించారు. గ్రామంలోని ప్రతి వార్డులో పరిశుభ్రత, నీటి సరఫరా, విద్యుత్ సదుపాయాలు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.
ఈ కార్యక్రమం అనంతరం గ్రామ పంచాయతీ సిబ్బందిని శాలువాలతో సన్మానించారు.
ఈ కార్యక్రమంలో గ్రామ వార్డ్ సభ్యులు ముద్రవేణి శ్రీధర్, రాజేందర్, సప్ప అశోక్, రుక్మిణి తిరుపతి, మోహన్, శ్రీనివాస్, రవి, చందు, గ్రామ పంచాయతీ సిబ్బంది కరోబార్ జంపయ్య, మహిపాల్ రెడ్డి, ప్రవీణ్, రాహుల్, డ్రైవర్ సంపత్, సీనియర్ మేటు ముద్రవేణి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటా

## - ప్రతి ఆడపిల్ల పెళ్లికి -10,116 పెళ్లి కానుక

**– వివాహ కార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన 9వ వార్డు కౌన్సిలర్ పొనగంటి రాము**

**భారతీయ వెలుగు ప్రతినిధి, జమ్మికుంట:**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణం మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు కౌన్సిలర్ పొనగంటి రాము ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం ప్రజాప్రతినిధిగా తన ప్రధాన బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.
ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రజల మధ్య ప్రచారం నిర్వహించినప్పుడు, తాను గెలిస్తే వార్డులోని ప్రతి ఆడపిల్ల వివాహానికి పెళ్లి కానుకగా ?10,116 (పది వేల ఒక వంద పదహారు రూపాయలు) అందజేస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. 9వ వార్డు ప్రజలు తనపై నమ్మకం ఉంచి ఆశీర్వదించి గెలిపించినందుకు వారికి ఎప్పటికీ కృతజ్ఞుడిగా ఉంటానని అన్నారు.
ప్రజలు నమ్మి ఇచ్చిన ఈ బాధ్యతను నిజాయితీగా నిర్వర్తిస్తూ వార్డు అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు కేవలం మాటలకే పరిమితం కాకుండా వాటిని అమలు చేయడం ద్వారా ప్రజలకు సేవ చేయడం తన లక్ష్యమని పేర్కొన్నారు.
ఈ నేపథ్యంలో 9వ వార్డులో ఇటీవల నిర్వహించిన కందివర్ష వివాహ కార్యక్రమంలో కౌన్సిలర్ పొనగంటి రాము ప్రత్యేకంగా పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, వార్డు ప్రజల సమక్షంలో జరిగిన ఈ వివాహ వేడుకలో వధూవరులను ఆశీర్వదించి వారికి





పెళ్లి కానుకగా ?10,116 నగదు అందజేశారు.
వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి దాంపత్య జీవితం ఆనందంగా, సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. జీవితంలో పరస్పర అవగాహన, ప్రేమ, గౌరవంతో ముందుకు సాగితే కుటుంబ జీవితం మరింత సార్థకంగా మారుతుందని అన్నారు.
వివాహ కార్యక్రమంలో పాల్గొన్న వార్డు ప్రజలు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ప్రతి ఆడపిల్ల పెళ్లికి సహాయం అందించడం అభినందనీయమని తెలిపారు. ప్రజలతో సన్నిహితంగా ఉండి వారి కుటుంబ కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా వారితో అనుబంధాన్ని పెంపొందించుకోవడం మంచి విషయమని పేర్కొన్నారు.
అదేవిధంగా కౌన్సిలర్ పొనగంటి రాము వార్డు అభివృద్ధికి కూడా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని స్థానికులు తెలిపారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధి కోసం అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు.
ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకోవడం, అవసరమైన సహాయం చేయడం ద్వారా మంచి ప్రజాప్రతినిధిగా గుర్తింపు పొందుతున్నారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. సామాజిక కార్యక్రమాలకు కూడా ఎల్లప్పుడూ ముందుండి సహాయం అందించడం ఆయన ప్రత్యేకతగా నిలుస్తుందని అన్నారు.
ఈ సందర్భంగా కౌన్సిలర్ పొనగంటి రాము మాట్లాడుతూ వార్డు ప్రజల సహకారం లేకుండా అభివృద్ధి సాధ్యం కాదని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేస్తే వాటిని పరిష్కరించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని చెప్పారు. వార్డు ప్రజల సంక్షేమం తనకు అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.
భవిష్యత్తులో కూడా వార్డు ప్రజలకు అవసరమైన సహాయం అందిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రతి కుటుంబం సంతోషంగా ఉండేలా ప్రజలతో కలిసి ముందుకు సాగుతానని అన్నారు.
ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు, స్థానిక నాయకులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, యువకులు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వివాహ వేడుక ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగింది.

# వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు మృతి బళ్లారి ఘటనలో కర్నూలు దంపతుల దుర్మరణం

**అన్నమయ్య జిల్లాలో మరో ఇద్దరు మృత్యువాత**

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు దుర్మరణం చెందారు. కర్ణాటకలోని బళ్లారి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో కర్నూలు జిల్లాకు చెందిన దంపతులు మృతిచెందారు. మరో ఘటనలో అన్నమయ్య జిల్లాలోని ములకలచెరువు హైవే వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతిచెందారు. ఈ రెండు ఘటనలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. కర్ణాటకలోని బళ్లారి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో కర్నూలు జిల్లాకు చెందిన దంపతులు మృతిచెందారు. బళ్లారి సమీపంలో మృతుల కారును కర్ణాటకకు చెందిన బస్సు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఆదోనికి చెందిన అనురాగ్, ఐశ్వర్య దంపతులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులను బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా గుర్తించారు. అనురాగ్, ఐశ్వర్య దంపతులు కర్ణాటకలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొల్లూరు మూకాంబిక అమ్మవారి దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. సమాచారం తెలియడంతో బళ్లారి పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. అన్నమయ్య జిల్లాలోని ములకలచెరువు హైవే గొడ్డావుల కోట వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో అనంతపురం జిల్లాకు చెందిన ఇద్దరు మృతిచెందారు. బొలెరో వాహనం కారును ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు మృతిచెందారు. అనంతపురం నుంచి మదనపల్లికి కారులో వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఈప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# చలివేంద్రాలు ప్రారంభించిన వి.హెచ్.ఆర్ ఫౌండేషన్..



**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని మార్చి 15:**
గోదావరి ప్రధాన చౌరస్తాలో వి.హెచ్.ఆర్ ఫౌండేషన్ ద్వారా వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలు వాహనదారులకు దాహార్తి తీర్చేందుకు చల్లటి త్రాగునీరు అందించాలనే ఉద్దేశంతో నియోజకవర్గ పరిధిలో ఆదివారం బి పవర్ హౌస్, గోదావరిఖని ప్రధాన చౌరస్తా అలాగే ఎనిమిదవ కాలనీలో చలివేంద్రాలు ప్రారంభించామని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు విహెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డి తెలిపారు. బాటసారుల, వాహనదారులు వృద్ధులు చల్లని త్రాగునీటిని సద్వినియోగం చేసుకోవాలని హరీష్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జాహిద్ పాషా, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడమల్ల శ్రీహరి, రోడ్డ సంపత్, ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులు కన్నూరి ధర్మేందర్, పల్లె బాపు, కాసిపేట సదానందం, వడ్లూరి శ్రీను, మార్పల్లి శ్రీను, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పోయిల రవి, అనిల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు నూతన సంవత్సర ఉగాది క్యాలెండర్ ఆవిష్కరణ.



**భారతీయ వెలుగు కరీంనగర్ మార్చి 15**
తెలుగు నూతన సంవత్సరం 2026 ఉగాది క్యాలెండర్ ను ఆదివారం రోజున కరీంనగర్లో మేయర్ కోలగని శ్రీనివాస్ ఆవిష్కరించారు. క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కరీంనగర్ విభాగ్ ప్రముక్ ఇప్ప లచ్చన్న మాట్లాడారు. సనాతన ధర్మములో ఈ క్యాలెండర్ కు మహోన్నతమైన ఉందని, ఆంగ్ల సంవత్సరం జనవరి నుండి కాకుండా ఉగాది నుండే నూతన సంవత్సర వ్యవహారాలు జరుగుతాయని తెలిపారు. ఈ క్యాలెండర్ ను కరీంనగర్ మేయర్ చేతుల మీదుగా ప్రారంభించడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బండ రమణారెడ్డి, జిల్లా ధర్మవరం నిధి ప్రముఖ లంబు సుధాకర్ రెడ్డి, అడ్వకేట్ కే ప్రభాకర్ , ఫుల్ టైమర్ శంకర్ , నరసయ్య , లక్ష్మీరాజ్యంతదితరులు పాల్గొన్నారు.

# అంజన్న ఆశీర్వాద యాత్ర విజయవంతం చేసిన బిజెపి శ్రేణులకు ధన్యవాదాలు .



**భారతీయ వెలుగు కరీంనగర్ మార్చి 15**
పార్లమెంట్ కన్వీనర్, కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు. కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తలపెట్టిన కొండగట్టు అంజన్న ఆశీర్వాద యాత్ర కోసం భారీ ఎత్తున తరలివచ్చి ప్రోగ్రాంను విజయవంతం చేసిన కరీంనగర్ పార్లమెంట్ బీజేపీ శ్రేణులు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పార్లమెంట్ కన్వీనర్, కరీంనగర్ డివిజన్ కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు తెలిపారు. కరీంనగర్ మేయర్ పీఠం బిజెపి కి అప్పగిస్తే కొండగట్టు అంజన్న స్వామి దర్శనానికి కాలినడకన వచ్చి మొక్కులు చెల్లించుకుంటాననీ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటించారు. ఈ మేరకు శనివారం రోజున అంజన్న ఆశీర్వాద యాత్రను కేంద్ర మంత్రి బండి సంజయ్ తో కలిసి పాదయాత్ర చేసిన బీజేపీ నుండి ఎన్నికైన వార్డు సభ్యులు, ఉపసర్పంచులు, సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్ల లతో పాటు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని బిజెపి రాష్ట్ర, జిల్లా , మండల నాయకులకు, కార్యకర్తలకు, వివిధ మోర్చా బాధ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

# ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ కు మాతృ వియోగం

**భారతీయ వెలుగు కరీంనగర్ మార్చి 15**



ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె రామకృష్ణ మాతృ మూర్తి గోపాల రుక్మిణి 89 ఆదివారం ఉదయం కరీంనగర్ లో అనారోగ్య సమస్య తో కన్ను మూశారు. గత ఏడాది గా ఆమె శ్వాస కోస వ్యాధి తో బాధ పడుతున్నారు. ఈ సందర్భంగా ప్రముఖులు సంతాపం తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో ఉన్నత విద్యాశాఖ కమిషనర్ ఏ . దేవసేన, జాయింట్ డైరెక్టర్లు ఆచార్య డిఎస్ఆర్ రాజేందర్ సింగ్, ఆచార్య పొడిల బాల భాస్కర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సంఘం అధ్యక్షులు ఆచార్య సంఘీ రమేష్ ఆచార్య హిమబిందు, టిజిసిజిటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , ఉన్నత విద్య జాక్ చైర్మన్ కడారు సురేందర్ రెడ్డి, టిజిసిటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఈ బ్రిజేష్, కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, ఉప మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్ తెల్ల లక్ష్మీ రమేష్, కవి రచయితలు, నలిమెల భాస్కర్ , బుర్ర వెంకటేశ్వర్లు, గంప ఉమాపతి, వైరాగ్యం ప్రభాకర్ , నాగర్ కర్నూల్ జాయింట్ కలెక్టర్ జి వి శ్యామ్ ప్రసాద్ లాల్, తుమ్మల రమేష్ రెడ్డి, హుస్నాబాద్ ప్రిన్సిపాల్ బిక్ష పతి, కళాశాల ఏవో ఉమారాణి వైస్ ప్రిన్సిపల్ నితిన్ పాఠక్ టి రాజయ్య ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి నాగరాజు

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
సోమవారం మార్చి 16, 2026

# గ్రామాల అభివృద్ధికి స్థానిక రహదారులు కీలకం : ఎమ్మెల్యే పాయం.





**భారతీయ వెలుగు న్యూస్ , పినపాక నియోజకవర్గ ప్రతినిధి, మార్చ్ 15.**
కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకం అందుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం పినపాక మండలంలో పర్యటనలో భాగంగా గ్రామ పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలు ఘనంగా ప్రారంభించారు. ఉదయం 9 గంటలకు పలు సీసీ, బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ అభివృద్ధికి కీలకమైన రహదారుల పనులను ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జానంపేట నుంచి భూపతిరావుపేట వరకు రహదారి, జానంపేట నుంచి అమరారం వరకు రోడ్, వెంకటేశ్వరపురం నుంచి మల్లారం వరకు రహదారి, మల్లారం నుంచి చినరాజుపేట వరకు రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ రోడ్ల నిర్మాణంతో గ్రామాల మధ్య రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు ప్రజలకు సౌలభ్యం కలుగుతుందని తెలిపారు. ముఖ్యంగా రైతులు, విద్యార్థులు, గ్రామస్తులకు ఈ రహదారులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం జానంపేట ప్రభుత్వ హైస్కూల్‌లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి పథకం కింద లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అర్హులైన పలువురు యువతులకు కల్యాణ లక్ష్మి ఆర్థిక సహాయ చెక్కులను అందజేశారు. ఈ పథకం ద్వారా ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలకు పెళ్లి ఖర్చులకు ప్రభుత్వం అందిస్తున్న సహాయం ఎంతో ఉపశమనం కలిగిస్తోందని లబ్ధిదారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, జానంపేట సర్పంచ్ పూనం ఉమామహేశ్వరి, ఉప సర్పంచ్ రాజేష్, జానంపేట సెక్రటరీ కాజా హుస్సేన్, వివిధ గ్రామ పంచాయతీల సెక్రటరీలు, సర్పంచులు, జానంపేట కాంగ్రెస్ నాయకులు పేరం వెంకటేశ్వర్లు, హరీష్ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ నాయకులు, లబ్ధిదారులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా పాలనా -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో

- **పారిశుధ్య కార్మికులకు సన్మానం**
- **గ్రామ సర్పంచ్ పుల్లూరి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో**





**ఎల్కతుర్తి మార్చి15 భారతీయ వెలుగు**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వీరనారాయణపురం గ్రామంలో ప్రజా పాలనా -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం వీరనారాయణపూర్ గ్రామంలో పారిశుధ్య కార్మికులను సన్మానించారు. గ్రామ సర్పంచ్ పుల్లూరి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులు, గ్రామ మహిళా ఉద్యోగులు, వార్డు మహిళా సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పుల్లూరి శ్రీధర్ రావు మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రత కోసం కృషి చేస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు ఎంతో గొప్పవని కొనియాడారు. గ్రామాన్ని శుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచడంలో వారి పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, మహిళా మండలి సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. సత్కారం అందుకున్న పారిశుధ్య కార్మికులు గ్రామ పంచాయతీకి కృతజ్ఞతలు తెలిపారు.

# జాతీయ ఐక్యత శిబిరంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ జోష్నా ప్రతిభ



**భారతీయ వెలుగు న్యూస్, జ్ఞానపురం, విశాఖపట్నం,మార్చి16**
విశాఖపట్నంలోని సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల (అటానమస్) నుండి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ అయిన మల్లా జోష్న వెంకట వర భవానీ, మొదటి సంవత్సరం దీ.వాఓ. కంప్యూటర్ సైన్స్ విద్యార్థిని, జాతీయ సేవా పథకం కింద నిర్వహించిన ప్రతిష్టాత్మక శిబిరంలో ఆమె ఆంధ్ర విశ్వవిద్యాలయం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించిందదని కళాశాల ప్రిన్సిపాల్ డా. సిస్టర్ షైజీ తెలియజేసారు. ఫిబ్రవరి 23 నుండి మార్చి 1, 2026 వరకు భువనేశ్వర్‌లో జరిగిన నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్ (ఎన్ఐసి) 2026లో విజయవంతంగా పాల్గొంది. జాతీయ శిబిరంలో జోష్నా కూచిపూడి శాస్త్రీయ నృత్యం ప్రదర్శించి ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక సంపదను ఇతర రాష్ట్రాల విద్యార్థులతో పంచుకుంది. చదువులో మెరిసే విద్యార్థిని అయిన జోష్నా, జాతీయ సేవా పథకం కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ప్రోగ్రాం ఆఫీసర్ డా. కె. మాణిక్య కుమారి మార్గదర్శకత్వంలో సమాజ సేవలో కూడా ముందుంటోంది. కళాశాల ప్రిన్సిపాల్ డా. సిస్టర్ షైజీ జోష్నాను అభినందించి ఆమెకు ప్రోత్సాహం అందించారు. ఈ అవకాశాన్ని కల్పించినందుకు జోష్నా ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ. రాజశేఖర్, ఎన్ ఎస్ ఎస్ ఎన్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ప్రొ. సింహాచలం, కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ మరియు ప్రోగ్రాం ఆఫీసర్ డా. మాణిక్య కుమారిలకు కృతజ్ఞతలు తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ డా. సిస్టర్ హేమ, ఆఫీస్ సూపరింటెండెంట్ సిస్టర్ మేరీ, పిఆర్ఓ డా. పి. కె. జయలక్ష్మి, అధ్యాపకులు మరియు విద్యార్థులు జోష్నాను అభినందించారు. న్యూస్,విశాఖపట్నం

# అంకిత భావంతో పనిచేసి నందుకే డాక్టరేట్ సాధ్యం.

**-ఢిల్లీలో సోక్రటిస్ సోషల్ రీసెర్చ్ యూనివర్సిటీలో డాక్టరేట్ అందజేత.**
**-డాక్టరేట్ పొందిన కుందుర్పి వాసి,ఆలూరి, లక్ష్మీనరసింహ శాస్త్రి.**




**కుందుర్పి,మార్చి, 15, భారతీయ వెలుగు న్యూస్:**
సేవారంగంలో సామాజికపరంగా సేవలును చేరివేసేలా తాను అంకిత భావంతో పనిచేయడంతోనే తనకు డాక్టరేట్ లభించడం సాధ్యంమని కుందుర్పి వాసి, ఆలూరి, లక్ష్మీనరసింహ శాస్త్రి శనివారం విలేకరితో అన్నారు. ఢిల్లీలో సోక్రటీస్ సోషల్ రీసెర్చ్ యూనివర్సిటీలో శుక్రవారం ప్రొఫెసర్ ప్రమోద్ కుమార్ చేతులు మీదుగా అనంతపురంలో వుండు ఎ,లక్ష్మీ నరసింహ శాస్త్రికి డాక్టర్ రేట్ అందుకున్నట్టు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయనకు వారు ప్రశంస పత్రంతోపాటు మూమెంట్ జ్ఞాపికను బహుకరించారు. శనివారం దేవాలయంలో మూల స్తంభమైన నిత్యం శ్రీవారి కెంకర్యములలోను ఆకుమాది కార్యక్రమాలలోను నిమగ్నమై దేవాలయాలలో ప్రధాన అర్చకులుగా లక్ష్మీ నరసింహ శాస్త్రి అనంతపురం పట్టణంలో వెలసిన లక్ష్మీ వెంకటేశ్వర స్వామి సేవ సమితి వారు గౌరవ డాక్టరేట్ పొందిన హితోధికంగా అర్చకులను సత్కరించాలని సంకల్పించారు అన్నారు. తద్వారా డాక్టర్ పొందిన యస్,యల్,యన్,శాస్త్రి తమ్ముడు,కుందుర్పి వైఎస్ఆర్సిపి మాజీ మండల కన్వీనర్ ,సత్యనారాయణ శాస్త్రి, ఆ పార్టీ అనుబంధ సంస్థ ,ఐటీ విభాగం జిల్లా కన్వీనర్, నరేష్ లు ఈ సందర్భంగా ఆయనను హర్షించి, అభినందించారు. డాక్టరేట్ పొందిన శాస్త్రి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు సేవలను గుర్తించి డాక్టర్ అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. తనపై బాధ్యత మరింత పెరిగిందని, భవిష్యత్తులో మరిన్ని సేవలను చేరవేస్తానని ఆయన పేర్కొన్నారు.

# రాప్తాడులో రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రారంభం


రాప్తాడు మండలంలో రైల్వే ఓవర్ బ్రిడ్జిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**రాప్తాడు భారతీయ వెలుగు మార్చి 15.**
ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా ప్రారంభం -- కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పనులు వేగం
అనంతపురం జిల్లాలోని రాప్తాడు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. రాప్తాడు ప్రాంతంలో నిర్మించిన రైల్వే ఓవర్ బ్రిడ్జిని ఆమె చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, ప్రజలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. రాప్తాడు ప్రాంతంలో రైల్వే గేటు కారణంగా తరచూ ట్రాఫిక్ సమస్యలు ఏర్పడేవని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారని తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ఇప్పుడు ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పరిటాల కుటుంబానికి చెందిన నాయకులు, కూటమి పార్టీల స్థానిక నేతలు కూడా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉందని, అభివృద్ధి పనులను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలు చేపట్టబోతున్నదని ఎమ్మెల్యే పరిటాల సునీత స్పష్టం చేశారు.

# వల్భాపూర్ గ్రామంలో మల్టీ పర్పస్ వర్కర్లకు ఘన సన్మానం





**ఎల్కతుర్తి మార్చి15 భారతీయ వెలుగు**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్భాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామానికి సేవలందిస్తున్న ఎంపీడబ్ల్యూ (మల్టీ పర్పస్ వర్కర్స్)లను ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధికి, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, పారిశుధ్య కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్న మల్టీ పర్పస్ వర్కర్ల సేవలను గుర్తిస్తూ ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్వేత శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత కోసం ఎంపీడబ్ల్యూలు నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరేలా చేయడంలో వారి పాత్ర ఎంతో ముఖ్యమని కొనియాడారు. అనంతరం ఉప సర్పంచ్ అనిల్ కుమార్, వార్డు సభ్యులు కలిసి మల్టీ పర్పస్ వర్కర్లకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు తమ సేవలను మరింత నిబద్ధతతో కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, గ్రామస్థులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మల్టీ పర్పస్ వర్కర్లను అభినందించారు. గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# ఘనంగా కాన్సిరాం జయంతి వేడుకల్.



**భారతీయ వెలుగు ప్రతినిధి పి శ్రీనివాస్.**
తెలంగాణ. బీసీ,ఎస్సీ,ఎస్టీ-జేఏసీ చైర్మన్ డాక్టర్ విశారదన్ మహరాజ్ సార్.ఆదేశాల మేరకు బహుజన సిద్ధాంతకర్త రాజకీయ గౌతమ బుద్ధుడు మాన్య శ్రీ కాన్సిరాం. 92వ జయంతి సందర్భంగా ఆమనగల్ పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. బీసీ ఎస్సీ ఎస్టీ -జేఏసీ రంగారెడ్డి జిల్లా నాయకులు వంకేశ్వరం రమేష్ .మాట్లాడుతూభారతదేశ రాజకీయ వ్యవస్థలో పెను భూకంపాన్ని సృష్టించి సామాజిక రాజకీయ సాంస్కృతిక సమానత్వానికి పునాది వేసిన బహుజన యోధుడు మాన్య శ్రీ కాన్షిరాం అని కొనియాడారు. మహత్మ పూలే,చత్రపతి సాహు మహారాజు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. సిద్ధాంతాన్ని మోస్తూ బహుజనులను అధికారంలోకి తెచ్చిన మహానుభావుడు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు బీసీ,ఎస్సీ,ఎస్టీ-జేఏసీ ఆమనగల్ మండల నాయకులు ప్రవీణ్,యాదగిరి శేఖర్,.సురేష్ కడ్తాల్ మండల మండల అధ్యక్షులు హరిదేవ్. అధ్యక్షులు .పోలే శివ, శ్రీను, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి గ్రామపంచాయతీలో ఎంపీడబ్లులకు సన్మానం -- పీపీఈసామగ్రి పంపిణీ



**ఎల్కతుర్తి, మార్చి 15( భారతీయ వెలుగు**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కేంద్రంలో ప్రజాపాలన --ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా ఎల్కతుర్తి గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న మల్టీ పర్పస్ వర్కర్ లను గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా వారికి అవసరమైన పీపీఈ సామగ్రిని అందజేశారు. గ్రామ అభివృద్ధి మరియు ప్రజల ఆరోగ్య రక్షణలో గ్రామపంచాయతీ సిబ్బంది చేస్తున్న సేవలు ఎంతో అమూల్యమైనవని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. గ్రామ పరిశుభ్రత, ప్రజల ఆరోగ్య సంరక్షణలో ఎంపీడబ్ల్యూ సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, ప్రజా ప్రతినిధులు గ్రామ అభివృద్ధికి పంచాయతీ సిబ్బంది అంకితభావంతో పనిచేయడం గర్వకారణమని తెలిపారు. సేవలను మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

# మార్చి16 సోమవారం తహసీల్దార్ఆఫీస్ లో మండల ప్రజల కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం,

**భారతీయ వెలుగు న్యూస్ మార్చి 15 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**



భద్రాచలం మండల ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా, రేపు అనగా ది. 16. 03. 2026 సోమవారం నాడు ఉదయం గం. 10:30 ని. ల నుండి మధ్యాహ్నం 1.00 గం. ల వరకు తహశీల్దార్ కార్యాలయం, భద్రాచలం నందు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడునని భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ కార్యక్రమమునకు అన్ని శాఖల మండలా ధికారులు హాజరు అవుతున్నందున ప్రజలు, ఇట్టి కార్యక్రమమునందు మీ యొక్క సమస్యలను సంబంధిత శాఖల అధికారులచే దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని అందుకు ప్రజలందరూ తప్పనిసరిగా ఈ ప్రజావాణికి వచ్చి దరఖాస్తులను సమర్పించాలని ఆయన తెలుపుతూమండల ప్రజలు ఇట్టి అవకాశమును సద్వినియోగ పరచుకొనవలసినదిగా ఆయన కోరారు.

# గిరిజన దర్బార్ లో లిఖితపూర్వక దరఖాస్తులు సమర్పించండి.

**సూచించిన ఐటీడీఏ పీవో రాహుల్.**



**భారతీయ వెలుగు న్యూస్ మార్చ్15 రామా వఝుల బ్యూరో చీప్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**
మార్చి16 సోమవారం నాడు భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

TGTEL/26/A0320
BVBV భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
సోమవారం మార్చి 16, 2026

# జనగణనను సమర్థవంతంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ అంకిత్.





**భారతీయ వెలుగు న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**
భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న జనాభా గణన--2027 కార్యక్రమాన్ని జిల్లాలో ఎటువంటి లోపాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. జనగణనలో భాగంగా మొదటి దశ అయిన గృహాల జాబితా మరియు గృహ వసతుల గణనపై జిల్లా ఛార్జ్ స్థాయి అధికారులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తో కలిసి ఆదివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 15, 16, 17 తేదీలలో నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమంలో అధికారులు జనగణన డేటా సేకరణ విధానంపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. జిల్లాలో జనాభా గణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్దేశించిన విధి విధానాలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. జనగణన ప్రక్రియను క్రమబద్ధంగా నిర్వహిస్తూ డేటా సేకరణ సమయంలో ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశించారు. అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జనగణన ప్రక్రియను పారదర్శకంగా, లోపరహితంగా పూర్తి చేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను రాష్ట్రంలో అగ్రగామిగా నిలపాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. శిక్షణ కార్యక్రమంలో జనగణనపై డిజిటల్ విధానంలో అవగాహన కల్పించేందుకు జనగణన విభాగం అధికారులు, ట్రైనర్లు సాఫ్ట్‌వేర్ ద్వారా వివరాలు తెలియజేస్తున్నట్లు తెలిపారుజనగణన ద్వారా సేకరించే గణాంకాలు గ్రామ, పట్టణ, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు పునాది వంటివని కలెక్టర్ తెలిపారు . పాఠశాలలు, ఆసుపత్రులు, రహదారులు, తాగునీటి సదుపాయాలు వంటి మౌలిక వసతుల కల్పనకు, అలాగే సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరవేయడానికి ఖచ్చితమైన గణాంకాలు అత్యంత అవసరమని తెలిపారు. ఈసారి జనాభా లెక్కలు పూర్తిగా మొబైల్ యాప్ ద్వారా సేకరించబడతాయని తెలిపారు. పౌరులు తమ వివరాలను ఆన్‌లైన్ ద్వారా స్వయంగా నమోదు చేసుకునే సౌకర్యం కూడా కల్పించనున్నట్లు చెప్పారు. మొదటి దశలో ఇళ్ల జాబితా సేకరణ, రెండో దశలో జనాభా వివరాల సేకరణ జరుగుతాయని వివరించారు. ప్రతి ఎన్యూమరేటర్ తనకు కేటాయించిన లాగిన్ వివరాలతో యాప్‌ను సక్రమంగా వినియోగించడం, డేటా ఎంట్రీ చేయడం, సర్వర్‌కు లింక్ చేయడం వంటి అంశాల్లో నైపుణ్యం సాధించాలని కలెక్టర్ సూచించారు. వయస్సు, విద్యార్హత, వృత్తి, సామాజిక వర్గం, మౌలిక వసతుల వివరాలు వంటి అంశాల్లో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. ఖచ్చితమైన సమాచారం మాత్రమే నమోదు చేయాలని అన్నారు. గృహ నిర్మాణం, నీటి వనరు, మరుగుదొడ్డి, విద్యుత్, వంట ఇంధనం, ఇంటర్నెట్ సౌకర్యం వంటి 33 అంశాలపై సమగ్ర సమాచారం సేకరించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, జెడ్పిసిఈఓ నాగలక్ష్మి కొత్తగూడెం ఆర్డీవో మధు, ఉదయ భాస్కర్ గణాంక అధికారి, ఈడియం సైదేశ్వర రావు, మాస్టర్ ట్రైనర్లు, తాసిల్దార్లు ఎంపీడీవోలు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బెలుగుప్ప యువకవికి ఉగాది సాహితీ సభలో ఘన సత్కారం





**బెలుగుప్ప భారతీయ వెలుగు మార్చి.15**
అనంతపురం జిల్లా బెలుగుప్ప మండలానికి చెందిన ప్రముఖ యువకవి, రచయిత శీర్పి చంద్రశేఖర్ కు ఉగాది సందర్భంగా ఘన సత్కారం లభించింది. శ్రీకాకుళం జిల్లాలో విశ్వసాహితీ కళా వేదిక, వేమన కవితామయం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది తెలుగు సాహితీ ప్రతిభా పురస్కారాల ప్రధాన సభలో ఆయనను ప్రత్యేకంగా సన్మానించారు. తెలుగు సాహిత్య రంగంలో తన సృజనాత్మక రచనలతో గుర్తింపు పొందిన చంద్రశేఖర్ రాసిన నాలుగు పుస్తకాలను సభలోని ప్రముఖ కవులు, మేధావులు, రచయితలు ప్రశంసించారు. ఆయన రచనల్లో సామాజిక భావజాలం, జీవిత అనుభవాలు ప్రతిబింబిస్తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మాట్లాడిన చంద్రశేఖర్, "కవిత్వం నాకు అలవాటు కాదు... అది నా బాధ్యత" అని పేర్కొంటూ సమాజంలోని భావాలను అక్షరాల రూపంలో వ్యక్తపరచడం తన లక్ష్యమని తెలిపారు. సభలో పాల్గొన్న పలువురు సాహితీవేత్తలు యువకవిగా చంద్రశేఖర్ సాధిస్తున్న విజయాలు అభినందనీయమని, భవిష్యత్తులో తెలుగు సాహిత్యంలో మరింత ఉన్నత స్థానాన్ని సాధించాలని ఆకాంక్షించారు. ఈ సత్కారం అనంతపురం జిల్లాకు గర్వకారణమని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# గిట్టుబాటు ధర లేక కుదేలవుతున్న అరటి రైతులు

**నార్పల భారతీయ వెలుగు మార్చి 15.**
యువ రైతు శంకర్ నాయుడు ఆవేదన -- అప్పుల భారంతో తలెత్తిన ఆర్థిక సంక్షోభం అనంతపురం జిల్లా నార్పల మండలం గంగనపల్లి గ్రామానికి చెందిన యువ రైతు శంకర్ నాయుడు అరటి పంట సాగు చేసి తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నాడు. మంచి ఆదాయం వస్తుందనే ఆశతో ఎకరాల కొద్దీ అరటి తోటను సాగు చేసిన ఆయనకు మార్కెట్‌లో గిట్టుబాటు ధర లేకపోవడంతో ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నాయి. అరటి సాగు కోసం ఎరువులు, మందులు, నీటి నిర్వహణ, కార్మిక ఖర్చులు భారీగా ఉండటంతో శంకర్ నాయుడు ప్రైవేట్ వడ్డీ వ్యాపారస్తుల వద్ద అప్పులు చేసి పంటను సాగు చేశాడు. అయితే ప్రస్తుతం మార్కెట్‌లో అరటికి సరైన ధర లేకపోవడంతో



**దిగుబడి బాగా వచ్చిన గిట్టుబాటు ధర లేదని ఆవేదన చెందుతున్న యువరైతు**

పెట్టిన పెట్టుబడే తిరిగి రాని పరిస్థితి ఏర్పడింది. దీంతో అప్పుల భారంతో యువ రైతు తీవ్ర ఆందోళనకు గురవుతున్నాడు. పంట మంచి దిగుబడి ఇచ్చినా ధరలు లేక రైతులు నష్టపోవడం బాధాకరమని గ్రామస్థులు అంటున్నారు. ప్రైవేట్ అప్పులపై పెరుగుతున్న వడ్డీలు రైతును మరింత కష్టాల్లోకి నెట్టుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి రైతుల సమస్యలను పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. అరటి పంటకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు నష్టపోయిన రైతులకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేస్తున్నారు. రైతు కష్టానికి తగిన విలువ దక్కాలని, మార్కెట్‌లో అరటికి సరైన ధర ప్రకటించి శంకర్ నాయుడు వంటి యువ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘాలు కోరుతున్నాయి.

# మంచిర్యాల జిల్లాలో చెరువుల పునరుజ్జీవ పనులు,





**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార దీపక్,**

**భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 15, 2026: మంచిర్యాల**
జిల్లాలో చెరువులకు పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా చెరువుల పునరుజ్జీవ పనులు చేపట్టడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాముని చెరువు, నస్పూర్ మండల కేంద్రంలోని చెరువుల పునరుజ్జీవ పనులకు మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ అమృత్ 2.0 పథకం క్రింద మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాముని చెరువు, నస్పూర్ మండల కేంద్రంలోని చెరువు పునరుజ్జీవ పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. చెరువులలో నీళ్లు నిండేలా చెరువులకు పూర్వ వైభవం కల్పించేలా ప్రభుత్వం పునరుజ్జీవ చర్యలు చేపడుతుందని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిలో భాగంగా అనేక చర్యలు చేపట్టడం జరుగుతుందని, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్యం, త్రాగునీరు, కనీస మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న పైళ్లను పరిష్కరించే విధంగా ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం తలపెట్టిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలను భాగస్వాములను చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ట్రస్ట్ 29వ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు.

**మొగతడకల ఓం ప్రకాష్ కి సన్మానం.**



**భారతీయ వెలుగు న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 15 ద్వారకాతిరుమల.**
ఎన్టీఆర్ ట్రస్ట్ 29వ ఆవిర్భావ దినోత్సవం హైదరాబాద్ నగరంలో శనివారం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ చైర్ పర్సన్ నారా భువనేశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సేవ అంటే ఛారిటీ కాదని, బాధ్యతని భువనేశ్వరి అన్నారు. మార్పులకు భయపడకుండా ముందుకెళ్తేనే విజయం సాధిస్తామన్నారు. ఎక్కువ సంఖ్యలో రక్తదానాలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి సేవ చేసే వాళ్లలో ద్వారకాతిరుమలకు చెందిన మొగతడకల శ్రీనివాసరావు తనయుడు మొగతడకల ఓం ప్రకాష్ కి ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి శాలువా కప్పి సత్కరించి ఎన్టీఆర్ ట్రస్ట్ జ్ఞాపికను అందజేశారు. ఆయన మాట్లాడుతూ .. నాకు ఈ గౌరవం లభించడం ఎంతో ఆనందంగా ఉందని ఎన్టీఆర్ ట్రస్ట్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

సన్మానించి మెమొంటోను అందించి బాండ్ పత్రాన్ని అందిస్తున్న ఎన్టీఆర్ ట్రస్టీ నారా భువనేశ్వరి.

# లేఖన్ రెడ్డి రెండవ పుట్టినరోజు సందర్భంగా అద్భుత అన్నదానం



**రైల్వే కోడూరు భారతీయ వెలుగు న్యూస్ మార్చి 15**
ఆంధ్రప్రదేశ్ వై.ఎస్.ఆర్ కడప జిల్లా పొద్దుటూరు పట్టణం నివాసులు కల్లూరు గ్రామం కల్లూరు గ్రామం వాస్తవ్యులు వల్లూరి దిలీప్ రెడ్డి ,అపర్ణా రెడ్డి దంపతుల ముద్దుల కుమారుడు లేఖన్ రెడ్డి రెండవ పుట్టినరోజు తాత పొద్దుటూరు పట్టణం నివాసులు శ్రీధర్ రెడ్డి కృష్ణవేణమ్మ దంపతుల మనవడు లేఖన్ రెడ్డి , లేఖన్ రెడ్డిపెద్దనాన్న దీపక్ రెడ్డి పెద్దమ్మ శివతేజి దంపతులు వారి కుమారులు అథర్వారెడ్డి అధ్యయిత రెడ్డి మొదలగువారు కుటుంబ సమేతంగా జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం సందర్శించి అన్నదానం ఏర్పాటు చేసి గొప్ప మానవత్వం చాటుకున్నారు లేఖన్ రెడ్డి రెండవ పుట్టినరోజు సందర్భంగా అద్భుత అన్నదాన కార్యక్రమం ద్వారా ఎంతో మంది ఆకలి తీర్చుకుని లేఖన్ రెడ్డి వారికి ప్రత్యేక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు ముక్కోటి దేవతల ద్వారా తెలిపారు

# బి సి వై పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ వారికి ఘన సన్మానం

**చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి**



**రైల్వేకోడూరు భారతీయ వెలుగు న్యూస్ మార్చి 15**
ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశినగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్ ఓ సందర్భాన్ని బట్టి బి సి వై పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర యాదవ్ వారికి ఘన సన్మానంతో ఆహ్వానించి గజమాలతో దుశ్యాలవాతో సన్మానించి జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమం కు తమరి వంతు సహకారం అందించాలని ఆశ్రమం అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా కుల మతాలకు అతీతంగా వర్గాలకు అతీతంగా తమరి సహకారం ఆశ్రమం అభివృద్ధికి అందించాలని ప్రత్యేకంగా కోరిన జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి తప్పకుండా తమ వంతు సహాయం ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపి ఇంత మంది ఆకలి తీరుస్తున్న మీకు దైవ సహాయం తోడై మాలాంటి వారి సహాయ సహకారాలు రాజకీయాలకు అతీతంగా అందిస్తాం అని తెలిపారు.

# నేడు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ, విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్ చెప్పిన యనమల మదన్మోహన్



**లక్కిరెడ్డిపల్లి భారతీయ వెలుగు న్యూస్ మార్చి 15**
లక్కిరెడ్డిపల్లి మండలంలో పరీక్ష రాస్తున్న పదవ తరగతి విద్యార్థులు ఎటువంటి ఒత్తిడులకు లోనుకాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని లక్కిరెడ్డిపల్లెమండల తెలుగుదేశం అధ్యక్షుడు యనమల మదన్మోహన్ సూచించారు. విద్యార్థులు తమ మనసును ప్రశాంతంగా ఉంచుకుని ఆందోళన చెందకుండా ధైర్యంగా పరీక్షలను ఎదుర్కోవాలని అన్నారు. చదివిన విషయాలను మరోసారి మననం చేసుకుంటూ పరీక్ష కేంద్రానికి సమయానికి ముందుగానే చేరుకుంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. ఆతృతకు లోనుకాకుండా ప్రశ్నాపత్రాన్ని పూర్తిగా చదివి, ఆలోచించి సమాధానాలు రాయాలని విద్యార్థులకు సూచించారు. అలాగే ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని సాధించేలా కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని లక్కిరెడ్డిపల్లి మండలం పేరును, మీరు చదివిన స్కూల్ పేరును, మీకు చదువు నేర్పిన గురువుల పేరును, మీ తల్లిదండ్రుల పేర్లు నిలబెట్టాలని ఆకాంక్షిస్తూ, 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయబోతున్న విద్యార్థినీ, విద్యార్థులందరికీ మరోసారి హృదయపూర్వకంగా "ఆల్ ది బెస్ట్" తెలిపారు

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
సోమవారం మార్చి 16, 2026

# భక్తి వైభవంగా శ్రీనివాస కళ్యాణ మహోత్సవం -- పాల్గొన్న మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు.

**భారతీయ వెలుగు న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**
పాల్వంచ పట్టణంలోని శ్రీనివాసగిరి కాలనీలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించిన శ్రీనివాస కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీసమేతంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన మంత్రివర్యులకు ఆలయ నిర్వాహకులు, అర్చకులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రులు ఇద్దరూ శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమం భక్తి వాతావరణంలో వైభవంగా నిర్వహించబడింది.
తదనంతరం నిర్వహించిన శ్రీనివాస కళ్యాణ





మహోత్సవంలో మంత్రులు ఇద్దరూ భక్తులతో కలిసి కార్యక్రమాన్ని భక్తి పరవశంతో వీక్షించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థప్రసాదాలు మరియు ఆశీర్వాదాలను మంత్రివర్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ శ్రీనివాసగిరి గుట్ట ప్రాంతాన్ని పర్యాటక రంగంగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రకృతి వనంలో ఉన్న ఈ పవిత్ర క్షేత్రాన్ని అటవీశాఖ సహకారంతో అభివృద్ధి చేసి గొప్ప ఈకో టూరిజం కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో భక్తి భావాన్ని, ఐక్యతను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కృపతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పినపాకలో అభివృద్ధి జోరు -- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా చెక్కుల పంపిణీ, బీటీ రోడ్లకు శ్రీకారం..

- **24 మంది లబ్ధిదారులకు రూ.24 లక్షలకుపైగా కళ్యాణ లక్ష్మి -- షాది ముబారక్ చెక్కులు.**
- **నాలుగు గ్రామాల్లో రూ.7.50 కోట్ల బీటీ రోడ్ల పనుల ప్రారంభం**

**భారతీయ వెలుగు న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**
పినపాక నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాపినపాక నియోజకవర్గం పినపాక మండలం జానంపేట హైస్కూల్‌లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు 24 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి -- షాది ముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 24 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.24,02,784



విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద కుటుంబాలకు పెద్ద సహాయంగా నిలుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు శానిటైజర్ కిట్లు పంపిణీ చేసి వారి సేవలను ఎమ్మెల్యే అభినందించారు.

**రూ.7.50 కోట్లతో నాలుగు గ్రామాల్లో బీటీ రోడ్ల పనులకు శ్రీకారం:**
ఇదే కార్యక్రమంలో భాగంగా పినపాక మండలం జానంపేట, భూపతిరావుపేట, వెంకటేశాపురం, గొట్టెల్ల గ్రామాల్లో రూ.7 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్ల పనులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. రోడ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత స్థానిక ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, గ్రామాల అభివృద్ధికి ఈ రోడ్లు కీలకంగా మారుతాయని ఎమ్మెల్యే తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఎ. రమేష్, జూనియర్ అసిస్టెంట్ అఖిల్, నరసింహారావు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, జీపీఓ యువకుమార్, సతీష్, నవీన్, బయ్యారం సర్పంచ్ వాగుబోయిన చంద్రరావు, తోగ్గుడెం సర్పంచ్ వెంకటేష్, జానంపేట సర్పంచ్ పూణెం ఉమామహేశ్వరి, ఉపసర్పంచ్ దాట్ల రాజేష్, కోడం రామ్మోహన్, తోలెం స్వప్న, సగబోయిన నాగకుమారి, మద్దెల సమ్మయ్య, కాటబోయిన అనిత, కారం పాపారావు, మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం, గంగిరెడ్డి వెంకటరెడ్డి, పేరం వెంకటేశ్వర్లు, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఉడుముల లక్ష్మారెడ్డి, కోరస ఆనంద్, బండారి సాంబ, ఆరే నవీన్, కంది విజయ్, భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్, భద్రాచలం సబ్ కలెక్టర్ ఆధ్వర్యం లో.దివ్య క్షేత్రం భద్రాద్రిలోఏకాదశి ఆదివారం అత్యంత వైభవంగా జరిగిన గోదావరి హారతి.

**భారతీయ వెలుగు న్యూస్ మార్చ్15 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**
ప్రతి ఆదివారం దివ్య క్షేత్రం గోదావరి స్నాన ఘట్టాల వద్ద నిర్వహిస్తున్న గోదావరి హారతి ఏకాదశిఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ బెల్లం వెంకట్రావ్ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ కార్యక్రమం ముందుగా డాక్టర్ సింధుజ నృత్య ప్రదర్శన కన్నుల విందుగా జరిగింది. వేలాదిమంది . ఈ నా దోపాసనను తిలకించిన భక్తులు జైశ్రీరామ్ జై జై భద్రాచలం సీతారాం, గోదావరి మాతకు జయహో అంటూ పెద్ద పెట్టున నినదించారు. అనంతరం గోదావరి హారతి నిర్వహించగా తగనంతరం శ్రీమతి షణ్ముఖ ప్రియ, శ్రీమతి హరిప్రియ సోదరీమణుల గాత్రకచేరి జరుగగా తిలకించిన వేలాదిమంది కళాకారులను అభినందించారు. భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామావఝుల. రవికుమార్ ఆధ్వర్యంలో ఎంవి శ్రీనివాస్, సురేష్ కుమార్ శర్మ, అశోక్ కుమార్ శర్మ, పవన్ కుమార్ శర్మ, రామాచార్యులు, సుబ్రహ్మణ్య ఆచార్యులు, కాదంబరి. కృష్ణ శర్మ, ఫణి కుమార్ శర్మ, వీరభద్రశర్మ, తే జాశర్మ, మొదలగు పురోహితులు శ్రీ సీతారామచంద్రస్వామి వారికి, గోదావరి మాతకు హారతులు సమర్పించారు.





ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీ పూ నెం కృష్ణ దొర,దివ్య భద్రాద్రిలోఏకాదశి ఆదివారం అత్యంత వైభవంగా జరిగిన గోదావరి హారతి.
భారతీయ వెలుగు న్యూస్ మార్చ్15రామావఝుల బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.
ప్రతి ఆదివారం దివ్య క్షేత్రం గోదావరి స్నాన ఘట్టాల వద్ద నిర్వహిస్తున్న గోదావరి హారతి ఏకాదశిఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం. వెంకట్రావ్ దంపతులు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ కార్యక్రమం ముందుగా డాక్టర్ సింధుజ నృత్య ప్రదర్శన కన్నుల విందుగా జరిగింది. వేలాదిమంది . నాదోపాసనను తిలకించిన భక్తులు జైశ్రీరామ్ జై జై భద్రాచలం సీతారాం, గోదావరి మాతకు జయహో అంటూ పెద్ద పెట్టున నినదించారు. అనంతరం గోదావరి హారతి నిర్వహించగా త దనంతరం శ్రీమతి షణ్ముఖ ప్రియ, శ్రీమతి హరిప్రియ సోదరీమణుల గాత్రకచేరితిలకించిన వేలాదిమంది మహిళ కళాకారులను అభినందించారు. గోదావరి హారతి నిర్వాహకులు మహిళా కళాకారులను శాలువాలతో సత్కరించారు. భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామావఝుల. రవికుమార్ ఆధ్వర్యంలో ఎంవి శ్రీనివాస్, సురేష్ కుమార్ శర్మ, అశోక్ కుమార్ శర్మ, పవన్ కుమార్ శర్మ, రామాచార్యులు, సుబ్రహ్మణ్య ఆచార్యులు, కాదంబరి. కృష్ణ శర్మ, ఫణి కుమార్ శర్మ, వీరభద్రశర్మ, తే జాశర్మ, మొదలగు పురోహితులు శ్రీ సీతారామచంద్రస్వామి వారికి, గోదావరి మాతకు హారతులు సమర్పించారు.
ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీ పూ నెం . కృష్ణ దొర రామాలయం ఈవో దామోదర్ రావు, పంచాయతీ ఈవో శ్రీనివాసరావు, తాసిల్దార్ ధనియాల, వెంకటేశ్వర్లు దంపతులు, పాకాల దుర్గాప్రసాద్ దంపతులు, జీయర్ మఠం వెంకటాచారి దంపతులు, తాళ్లపూడి రాము, తదితరులు పాల్గొన్నారు. సారపాక ఐటీసీ వారి సహకారంతో సంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.

## నిరుపేద విద్యార్థి చదువుకు అండగా నిలిచిన మల్లేష్ యాదవ్

**వెల్దండ భారతీయ వెలుగు న్యూస్, మార్చి 15**
వెల్దండ మండలం లోని గుండాల గ్రామ పంచాయతీ కి చెందిన మల్లేష్ యాదవ్ ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాట ప్రకారం గుండాల గ్రామానికి చెందిన ఏకుల అంకిత ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థిని కలుసుకుని ఆమె పరిస్థితిని తెలుసుకుని చలించిపోయారు. తన స్నేహితురాలి లాప్‌టాప్‌ను ఉపయోగించి చదువుకుంటున్నానని, తనకు స్వంతంగా లాప్‌టాప్ లేదని ఆ విద్యార్థిని తెలియజేయడంతో మల్లేష్ యాదవ్ చలించిపోయాడు. అప్పుడు విద్యార్థి మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి కుటుంబం




బాగుపడాలనే ఉద్దేశంతో ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 100 రోజులు గడవకముందే ఆ విద్యార్థినికి లాప్‌టాప్ అందించడం జరిగింది. ఎన్నికలు వస్తుంటాయి, పోతుంటాయి. కానీ ఒక నాయకుడు ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, వారికి సలహాదారుగా ఉండాలి. నాయకుడు ప్రభుత్వం మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచినప్పుడు మాత్రమే అతను నిజమైన నాయకుడు అవుతాడు. ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు ఆ విద్యార్థినికి లాప్‌టాప్ అందించడం చాలా ఆనందంగా ఉందని మల్లేష్ తెలియజేశారు. అదేవిధంగా అడిగిన వెంటనే నిర్మాణ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రాం శ్రీనివాసులు సార్ గారు సానుకూలంగా స్పందించి, నిరుపేద విద్యార్థినికి అండగా నిలిచినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.
దీనికి సహకరించిన లవ కుమార్ కు కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. గుండాల గ్రామ ప్రజల ఆశీర్వాదం ఉండి వారి అండదండలతో ముందు ముందు రాబోయే రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేస్తానని మల్లేష్ యాదవ్ తెలియజేశారు.

## చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి ఎమ్మెల్యే మద్దిపాటి.





**భారతీయ వెలుగు న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 15 ద్వారకాతిరుమల.**
విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభ కనబరచాలని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. నల్లజర్ల మండలంలోని కింగ్స్ వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్లో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నమెంట్ -- 2026 కార్యక్రమానికి ఆదివారం ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... చదువు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సృజనాత్మకతను పెంపొందించే విధంగా ఉండాలని అన్నారు. చెస్ వంటి మేధస్సును పెంపొందించే క్రీడలు విద్యార్థులలో ఆలోచనా శక్తి మరియు నిర్ణయ సామర్థ్యాన్ని పెంచుతాయన్నారు. అనంతరం ఎమ్మెల్యే స్కూల్ యాజమాన్యం , సాప్ డైరెక్టర్ సమక్షంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులతో కలిసి సరదాగా చెస్ ఆడుతూ వారికి ప్రోత్సాహం అందించారు. విద్యార్థుల్లో మేధస్సు, క్రమశిక్షణ మరియు వ్యూహాత్మక ఆలోచనలను పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమన్నారు.

# ఎల్కతుర్తి బస్టాండ్‌లోకి రాని బస్సులు -- ప్రయాణికుల ఆగ్రహం





**ఎల్కతుర్తి, మార్చి 15 భారతీయ వెలుగు**
హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తి మండల కేంద్రంలోనీ బస్టాండ్ ప్రస్తుతం పలు సమస్యలతో అస్తవ్యస్తంగా మారింది. ముఖ్యంగా కొన్ని డిపోల బస్సులు బస్టాండ్‌లోకి రాకుండా నేరుగా మెయిన్ రోడ్డుపై వెళ్లిపోతుండటంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. బస్టాప్ వద్ద కూడా ఆగకుండా వెళ్లిపోతున్న బస్సుల కారణంగా ప్రయాణికులు రోడ్డుపైనే నిలబడి బస్సులు ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక బస్టాండ్ పరిసరాల్లో అపరిశుభ్రత కూడా అధికంగా కనిపిస్తోంది. ఎక్కడి కక్కడ చెత్త వ్యర్థాలు పేరుకుపోవడం, తుమ్మ చెట్లు పెరగడం, జంతువులు విసర్జించిన వ్యర్థాలు ఉండటం వల్ల చుట్టుపక్కల దుర్వాసన వస్తోంది. బస్టాండ్‌కు వచ్చే ప్రయాణికులు ఈ పరిస్థితితో ఇబ్బందులు పడుతున్నారు. ఎండాకాలం కావడంతో బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన ఫ్యాన్లు సరిగా పనిచేయకపోవడం మరో సమస్యగా మారింది. ఎండ వేడి తట్టుకోలేక చిన్నపిల్లలు, వృద్ధులు ఎక్కువగా ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. ఈ పరిస్థితులపై సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. బస్టాండ్‌ను శుభ్రపరచడంతో పాటు బస్సులు తప్పనిసరిగా బస్టాండ్‌కి వచ్చి ఆగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# అక్షరాంధ్ర కార్యక్రమం.. ఫైనల్ పరీక్షలు.

**భారతీయ వెలుగు న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 15 ద్వారకా తిరుమల.**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం నిర్వహిస్తున్న అక్షరాంధ్ర కార్యక్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో 100 శాతం నిరక్షరాస్యత నిర్మూలించాలని పైలెట్ ప్రాజెక్ట్ గా ఏలూరు జిల్లాను ఎంపిక చేశారు. అందులో భాగంగా 2 వ విడత జిల్లాలో అన్ని గ్రామాలలో ఆదివారం ఉదయం పరీక్షలు నిర్వహించారు. ద్వారక తిరుమల మండలంలో అన్ని గ్రామాలలో సుమారు 3వేల మంది నిరక్షరాస్యులకు పరీక్ష నిర్వహించారు. ద్వారక తిరుమల మండలం వెలుగు ఏపీఎం అరవిందమ్మ, ఎంపీడీవో ప్రకాష్ ల ఆదేశాల మేరకు బుట్టాయగూడెం



గ్రామ పంచాయతీలో జరిగిన పరీక్ష కేంద్రంలో పాల్గొన్న వెలుగు సి సి శ్రీనివాస్ ,గ్రామ పార్టీ అధ్యక్షులు కేత గౌరీశ్వరరావు , డ్వాక్రా సీఏ ఝాన్సీ, అంగన్వాడి టీచర్ దుర్గా కుమారి ,సచివాలయం సిబ్బంది,డ్వాక్రా మహిళలు, ఉపాధి హామీ వేతన దారులు ,తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే రామాపురం తెలుగుదేశం పార్టీ ఆఫీస్ ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

యనమల మదన్మోహన్
**రామాపురం భారతీయ వెలుగు న్యూస్ మార్చ్ 15**
రాయచోటి నియోజకవర్గం ,రామాపురం మండలం లో నేడు అనగా...సోమవారం(16/03/2026) ఉదయం 9:00 గంటలకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి లక్కిరెడ్డిపల్లి మండలంలోని తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని లక్కిరెడ్డిపల్లి మండల తెలుగుదేశం అధ్యక్షుడు యనమల మదన్మోహన్ కోరాడు ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించ నున్నారు. కావున మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ప్రతి ఒక్కరు విరివిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని



జయప్రదం చేయవలెనని మనస్ఫూర్తిగా మరొక్కసారి కోరుతున్నానని తెలిపారు

## గూటం రాజకుమార్ వివాహ వేడుకలో శ్రీకాంత్ రెడ్డి

**లక్కిరెడ్డిపల్లి భారతీయ వెలుగు న్యూస్ మార్చి 15**
లక్కిరెడ్డిపల్లె మండలం దిన్నెపాడు గ్రామం బెస్తపల్లె హరిజనవాడకు చెందిన గూటం రాజ కుమారుని వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులకు శు భాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి





వారితోపాటు దీన్నెపాటి గజేంద్ర రెడ్డి , ఉప సర్పంచ్ మహ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
సోమవారం మార్చి 16, 2026

# తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన ఎర్రబెల్లి స్వర్ణ

భారతీయ వెలుగు బ్యూరో, మార్చి 15

తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ ఆదివారం రోజున గాంధీ భవన్ లో మొగిలి సునీత రావు దగ్గరి నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, జాతీయ అధ్యక్షురాలు అల్కా లాంబా, పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మంత్రులు, తెలంగాణ మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ కమలాక్షి రాజన్, మయూరి సింగ్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ.. ఒక దేశం లేదా రాష్ట్రం నిజంగా అభివృద్ధి చెందిందా లేదా అన్నది అక్కడి మహిళల స్థితిని బట్టి తెలుస్తుందని చాలా మంది అంటారు. మహిళలు బలంగా ఉంటే సమాజం బలంగా ఉంటుంది. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా,



విద్యలో ముందుకు వెళితేనే రాష్ట్రం నిజమైన అభివృద్ధి సాధిస్తుంది. ఈ ఆలోచనతోనే నేడు తెలంగాణలో మన ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోంది. అధికారంలోకి వచ్చిన మొదటి రోజే మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో మహిళల సంక్షేమానికి ప్రత్యేక స్థానం ఇచ్చారు. మహిళల ఆర్థిక స్వాతంత్ర్యం కోసం ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో



మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల లక్షలాది మంది మహిళలు ప్రయాణం మాత్రమే కాకుండా తమ ఆత్మగౌరవాన్ని కూడా పెంచుకుంటున్నారు. పెరిగిన గ్యాస్ ధరల భారాన్ని తగ్గించేందుకు అర్హులైన కుటుంబాలకు రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నారు. అలాగే అర్హులైన మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందించే ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. మన ప్రభుత్వం లక్ష్యం కేవలం సంక్షేమం మాత్రమే కాదు, మహిళలను ఆర్థికంగా బలమైన నాయకులుగా తీర్చిదిద్దడం కూడా. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలను బలోపేతం చేస్తూ, వచ్చే ఐదేళ్లలో లక్షలాది మంది మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు నిర్వహించే అవకాశాలు, సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు వంటి బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం వారికి కొత్త అవకాశాలను కల్పిస్తోంది. అలాగే వడ్డీ లేని రుణాలను అందిస్తూ మహిళల వ్యాపారాలను ప్రోత్సహిస్తోంది.

మహిళల ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమైనది. అందుకే ప్రభుత్వం 'అమ్మ ఆరోగ్యం' కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా 18 ఏళ్లు దాటిన మహిళలకు ఉచితంగా అనేక ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, డిజిటల్ హెల్త్ కార్డులు అందిస్తున్నారు. క్యాన్సర్, డయాబెటిస్ వంటి వ్యాధులను ముందుగానే గుర్తించి సరైన చికిత్స అందించడమే దీని ముఖ్య ఉద్దేశ్యం. విద్య, ఇతర రంగాల్లో కూడా మహిళలకు అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణలో మహిళా సంఘాలను భాగస్వామ్యం చేస్తూ వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం వల్ల పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థికంగా ఉపశమనం కలుగుతోంది.

మహిళలు బలంగా ఉన్నప్పుడు కుటుంబం బలంగా ఉంటుంది, కుటుంబం బలంగా ఉన్నప్పుడు సమాజం బలంగా ఉంటుంది. ఈ నమ్మకంతోనే తెలంగాణ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తోంది. సోనియా గాంధీ ఇచ్చిన హామీ మేరకు మహిళల సంక్షేమం కోసం మన ప్రభుత్వం కట్టుబడి ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణలో ప్రతి మహిళా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, ప్రతి మహిళ ఒక శక్తిగా ఎదగాలని కోరుకుంటున్నానని అన్నారు.

# ఇమామ్‌లు, మౌజన్లకు నగదు బహుమతుల పంపిణీ

- తవ్వకాలు వెల్ఫేర్ ట్రస్ట్ ఛైర్మన్ ఎం.ఏ.జబ్బార్ ఆధ్వర్యంలో

భారతీయ వెలుగు వరంగల్ మార్చి 15

వరంగల్ నగరంలోని ఈద్గా ఖిలా ప్రాంగణంలో తవాకల్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రైల్వే గేట్ పరిధిలోని మసీదుల ఇమామ్‌లు మరియు ముజ్జిన్‌లకు నగదు బహుమతుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉర్స్ జాగీర్ వరంగల్‌లోని బర్గా మషూక్ రబ్బానీ (రహ్) దర్గా సజ్జాదా నషీన్ హజ్రత్ సయ్యద్ షా హైదర్ హిలాల్–ఉద్–దిన్ ఖాద్రీ (నవీద్ బాబా) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తవాకల్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ ఎంఏ జబ్బర్ మాట్లాడుతూ ట్రస్ట్ గత 18 సంవత్సరాలుగా వివిధ సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజ సేవలో ముందంజలో ఉందన్నారు. మొదటిసారిగా రైల్వే గేట్ పరిధిలోని మసీదుల ఇమామ్‌లు మరియు ముజ్జిన్‌లకు నగదు బహుమతులు అందిస్తున్నామని



తెలిపారు. ప్రతి రంజాన్ మాసంలో పేద కుటుంబాలకు రంజాన్ కిట్లు పంపిణీ చేయడం,పేద బాలికల వివాహాలకు సహాయం చేయడం, విద్యార్థుల ఫీజులు చెల్లించడం వంటి అనేక సేవా కార్యక్రమాలు ట్రస్ట్ చేపడుతోందని పేర్కొన్నారు.ఈ సేవలు ముస్లింలకు మాత్రమే కాకుండా ఇతర వర్గాలకు చెందిన అర్హులైన వారికి కూడా అందిస్తున్నామని తెలిపారు.భవిష్యత్తులో వరంగల్ నగరంలోని అన్ని మసీదుల ఇమామ్‌లు, ముజ్జిన్‌లకు కూడా ఈ విధమైన బహుమతులు అందించే కార్యక్రమాన్ని విస్తరించనున్నట్లు తెలిపారు.అనంతరం హజ్రత్ సయ్యద్ షా



హైదర్ హిలాలుద్దీన్ ఖాద్రీ సజ్జాదా నషీన్ ఇమామ్‌లు, ముజ్జిన్‌లకు నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈద్గా ఖిలా వరంగల్ మసీదు ఇమామ్,ఖతీబ్ మౌలానా ముహమ్మద్ నోమన్ రజా మసీదు కార్యకలాపాలను నిర్వహించారు.ముహమ్మద్ అస్లాం రజా,ముహమ్మద్ నౌషాద్ ఆలం,ముహమ్మద్ చంద్ పాషా ప్రసంగించారు.ఈ సందర్భంగా మసీదు అధ్యక్షుడు సయ్యద్ అరాఫత్ హుస్సేన్,మీర్జా హసన్ బేగ్,ముహమ్మద్ మషూక్,ముహమ్మద్ మాజిద్ తదితరులు, ఇమామ్‌లు మరియు మౌజన్లు పాల్గొన్నారు.

# ఘనంగా మోత రోహిత్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు



భారతీయ వెలుగు హైదరాబాద్, మార్చి 15

ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మోత రోహిత్ ముదిరాజ్ జన్మదినం సందర్భంగా ఆదివారం బర్కత్ పుర లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలను పార్టీ నేతలు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. జిహెచ్ఎంసి మాజీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మోత రోహిత్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు మోత రోహిత్ ముదిరాజ్



భారతీయ వెలుగు హైదరాబాద్, మార్చి 15

ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు మోత రోహిత్ ముదిరాజ్ అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని ప్రభుత్వం తరపున అందజేసే రంజాన్ తోఫాలను జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబు ఆధ్వర్యంలో ఆదివారం కాచిగూడ లోని మస్తాన్ సాబ్ మజీద్ లో ముస్లింలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లింలకు మరిన్ని సంక్షేమ పథకాలు చేరువయ్యేలా కృషి చేస్తామన్నారు. అంబర్ పేట నియోజకవర్గంలో ప్రతి ముస్లిం కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు.

# తెలంగాణ రైల్వే జేఏసీ ఆధ్వర్యంలో.. మహా నిరాహార దీక్ష

- దీక్షకు సంఘీభావం తెలిపిన 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ–సయ్యద్ రజాలి

భారతీయ వెలుగు బ్యూరో, మార్చి 15

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం రైల్వే జేఏసీ కాజీపేట అయోధ్య పురంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఒకరోజు 'రిలే నిరాహార దీక్ష" శిబిరానికి విచ్చేసిన 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ శ్రీ– సయ్యద్ రజాలి దీక్షా శిబిరంలో రిలే నిరాహార దీక్ష చేస్తున్న వివిధ పార్టీల ప్రజా సంఘాల ప్రతినిధులకు, ప్రజా ప్రతినిధులకు, కుల సంఘాలకు కాజీపేట వ్యాగన్ వర్క్ షాప్ యూనిట్ కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ కొరకు భూ సేకరణలో భాగంగా.., భూమి కూలిపోయిన రైతు కుటుంబాలకు ఇంటికో ఒక ఉద్యోగం ఇవ్వాలని స్థానిక యువకులకు 90% ఉద్యోగాలు ఇవ్వాలని పోరాటం చేస్తున్న రైల్వే జేఏసీ వివిధ పార్టీలకు ప్రజా ప్రతినిధులకు ప్రజా సంఘాలకు తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ రాష్ట్ర పునాది తెలంగాణ జేఏసీ కన్వీనర్ ప్రొఫెసర్ కోదండరాం రెడ్డికి పూలమాలలు వేసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ



63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ–రజాలి మాట్లాడుతూ.. నూతనంగా నిర్మిస్తున్న కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో భూములు కోల్పోయిన రైతు కుటుంబాలకు ఇంటికొక ఉద్యోగం, స్థానిక యువకులకే 90% ఉద్యోగాలు ఇవ్వాలని ఆర్ఆర్బీ ద్వారా ఆర్ఆర్సి ద్వారా రిక్రూట్మెంట్ చేయొద్దని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది గత 25 సంవత్సరాలుగా కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ నిర్మించాలని కాజీపేటలో డివిజన్ గా ఏర్పాటు చేయాలని కాజీపేటలో వర్క్ షాప్ నిర్మించాలని అలాగే బోడ గుట్ట ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మించాలని గతంలో ఎన్నోసార్లు వివిధ పోరాటాలు



చేశామని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా కాజీపేటకు న్యాయం చేయాలని కార్పొరేటర్ కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ జేఏసీ కన్వీనర్ ప్రొఫెసర్ కోదండరాం రెడ్డి తో పాటు మాతోటి కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్ రైల్వే జెసి కన్వీనర్ దేవరపల్లి రఘు అధ్యక్షులు కుంద్ర నర్సింగరావుతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసునూరి మనోహర్ ఎమ్మార్పీఎస్ నాయకులు సురేందర్ మాదిగతో పాటు వివిధ పార్టీ నాయకులు వివిధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# 21 న మా భగవతి విశాల్ జాగరణ్

- మా వైష్ణో దేవి మాతా జాగరణ్ మండల్

భారతీయ వెలుగు హైదరాబాద్, మార్చి 15

సనాతన సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా, దైవిక రక్షణ, కుటుంబాల ఆశీర్వాదం కోసం ప్రేమ, కరుణ, భక్తి, ధర్మం వంటి విలువలను పెంపొందించేందుకు హైదరాబాద్, నాంపల్లి, ఎక్షిబిషన్ గ్రౌండ్స్ లో 2026, మార్చ్ 21 న "మా భగవతి విశాల్ జాగరణ్" ను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు మా వైష్ణో దేవి మాతా జాగరణ్ మండల్, హైదరాబాద్ కోర్ కమిటీ సభ్యులు రామ్ కిషన్ అగర్వాల్, అంజనీ కుమార్ అగర్వాల్, రాకేష్ నర్సింగ్‌పురియా, సంజయ్ అగర్వాల్, ధీరజ్ అగర్వాల్, మనీష్ అగర్వాల్, పురుషోత్తం అగర్వాల్, ముఖేష్ అగర్వాల్, రాకేష్ జలాన్, , సూర్యకమల్ జి పుత్రా, అంజనీ కుమార్ సరోగి, లు ప్రకటించారు. హైదరాబాద్, నాంపల్లి, ఎక్షిబిషన్



గ్రౌండ్స్ లో ఆదివారం "మా భగవతి విశాల్ జాగరణ్" ఏర్పాట్లలో భాగంగా వారు భూమి పూజ నిర్వహించి అనంతరం జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మార్చ్ 21 న సాయంత్రం ఏడు గంటలకు ప్రముఖ వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం "మా భగవతి విశాల్ జాగరణ్" ప్రారంభమౌతుందని, జోధ్‌పూర్ కు చెందిన ప్రముఖ జాతీయవాద గాయకుడు ఛోటూ సింగ్ రావ్నా న్యూఢిల్లీ కు చెందిన ప్రముఖ భజన గాయకుడు సుమిత్ సైని, హైదరాబాద్ కు చెందిన ప్రధాన భజన గాయకుడు భజన సామ్రాట్ మురారి దహిమా తదితరులు పూజలో భాగంగా భజనలు మరియు భక్తి గీతాలు ఆలపిస్తారని వారు తెలిపారు. సుమారు 20,000 మంది భక్తులు హాజరవుతారని, ఉచిత ప్రవేశం, ఫలహారాలు మరియు విందు, 'ప్రసాదం' జాగరణకు హాజరయ్యే భక్తులకు ఉచితంగా పంపిణీ చేయబడుతుందని వారు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రముఖులు తదితరులు హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందుతారని వారు తెలిపారు. తల్లి భగవతి ఆస్థానంలో అఖండ జ్యోతి, మహాసభ, అతీంద్రియ దర్శనం, భజన గంగా, మాత నిధి, తారా రాణి కథ, ఆర్తి వంటివి జరుగుతాయని, భక్తులందరూ తమ కుటుంబ సభ్యులతో, సన్నిహితులతో కలిసి వచ్చి తల్లి భగవతి ఆశీస్సులకు పాత్రులు అయి వారి జీవితాన్ని విజయవంతం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేసారు.

# ఉద్దానం బాధితులకు ఊరట అందుబాటులోకి పలాస కిడ్నీ సెంటర్

శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంత ప్రజల దశాబ్దాల కల నెరవెరబోతోంది. కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు అండగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలాసలో చారిత్రాత్మక అడుగు వేసింది. పలాస కిడ్నీ రీసెర్చ్ సెంటర్‌లో రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా, తొలి కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఈ ఆపరేషన్‌ని నిర్వహించనున్నారు. దేశంలోని ప్రముఖ కిడ్నీ మార్పిడి నిపుణులు ప్రత్యేకంగా పలాసకు విచ్చేసి స్థానిక వైద్యులతో కలిసి ఈ క్లిష్టమైన పక్రియను విజయవంతంగా పూర్తి చేయనున్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్యం అందించడమే ప్రధాన లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృషి చేస్తోంది. పలాస సెంటర్ అభివృద్ధికి రూ.12 కోట్ల నిధులు మంజూరు చేసి, ఆపరేషన్ థియేటర్ల ఆధునికీకరణ, డయాలసిస్ యూనిట్లు, పోస్ట్ – ఆపరేటివ్ కేర్ సెంటర్లను బలోపేతం చేసింది. పేద రోగులకు ఎక్కువ ఖర్చుతో ప్రైవేట్ ఆస్పత్రుల్లో పొందే కిడ్నీ మార్పిడి చికిత్సను పలాస కేంద్రంలోనే ప్రభుత్వం బాధ్యతగా నిర్వహిస్తోంది. గతంలో కిడ్నీ సమస్యల చికిత్స కోసం ఉద్దానం వాసులు విశాఖపట్నం, హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లేవారు. ఇప్పుడు పలాసలోనే ఈ సదుపాయం రావడం వల్ల ప్రయాణ భారం తగ్గుతోండటంతో పాటు అత్యవసర సందర్భాల్లో ప్రాణాలు కాపాడే అవకాశాలు మెరుగుపడతాయి. కిడ్నీ రీసెర్చ్ సెంటర్ ద్వారా నిరంతరం స్క్రీనింగ్ పరీక్షలు, మందుల పంపిణీ జరుగుతుంది. పేద రోగులకు ప్రైవేట్ ఆస్పత్రులలో లక్షల రూపాయలు ఖర్చయ్యే చికిత్స ఇక్కడ ఉచితంగా లేదా రాయితీపై అందుబాటులో ప్రభుత్వం తీసుకువచ్చింది.

# రంజాన్ సందర్భంగా దుస్తుల పంపిణీ కార్యక్రమం

- ఎం ఏ పాషా ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా పాల్గొనా ఎర్రబెల్లి ప్రదీప్ రావు

భారతీయ వెలుగు వరంగల్ మార్చి 15

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని వరంగల్ నగరంలోని ఎల్‌బీనగర్ ప్రాంతంలో దుస్తుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఎంఎస్ పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వరంగల్ అర్బన్ కో–ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్, బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు ముఖ్య అతిథిగా హాజరై సుమారు 1500 మంది ముస్లిం సోదర సోదరీమణులకు చీరలు మరియు దుస్తులను పంపిణీ చేశారు.ఈ



సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ప్రేమ,శాంతి,సేవా భావానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు పరస్పర సౌభ్రాతృత్వంతో కలిసి మెలిసి జీవించాలని, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని



అన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కందిమల్ల మహేష్,స్థానిక నాయకులు,ముస్లిం మత పెద్దలు, ప్రాంతీయ ప్రజలు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్యాస్ అక్రమ నిల్వలు స్వాధీనం

గ్యాస్ కొరత కలవరపెడుతున్న వేళ.. ఏపీలోని తిరుపతి నగర శివారులో భారీగా గ్యాస్ సిలిండర్ల అక్రమ నిల్వలు బయటపడ్డాయి. అవిలాల పంచాయతీ పరిధిలో దాదాపు 400 గ్యాస్ సిలిండర్లను పౌరసరఫరాల శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గ్యాస్ సిలిండర్లు అక్రమంగా నిల్వ చేసినట్లు సమచారం అందుకున్న జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శేషాచల రాజు తన సిబ్బందితో వెళ్లి సోదాలు నిర్వహించారు. గో గ్యాస్ పేరుతో గోదాముల్లో సిలిండర్లు నిల్వ చేసినట్లు గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. వైకాపా హయాంలో గో గ్యాస్ పేరుతో తిరుమలకు అక్రమంగా గ్యాస్ సరఫరా అయినట్లు గుర్తించారు. గో గ్యాస్ సంస్థకు 2019 వరకే గ్యాస్ సరఫరా అనుమతులున్నట్లు అధికారులు చెబుతున్నారు.

TGTEL/26/A0320
BVBV భారతీయ తెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
సోమవారం మార్చి 16, 2026



# సంజు కుదురుకుంటే ..
## పవర్‌ప్లేలోనే మ్యాచ్‌ను తేల్చేస్తాడు: గంభీర్

టీ20 ప్రపంచ కప్‌లో వరుసగా మూడు హాఫ్ సెంచరీలు సాధించిన సంజు శాంసన్.. టీమ్ఇండియా ట్రోఫీని నెగ్గడంలో కీలక పాత్ర పోషించాడు. మొదట్లో అవకాశాలు రాకపోయినా.. తన వంతు వచ్చినప్పుడు మాత్రం ప్రత్యర్థులపై విరుచుకుపడ్డాడు. మరీ ముఖ్యంగా పవర్‌ప్లేలో హిట్టింగ్‌తో అదరగొట్టిన సంజుపై భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ప్రశంసల వర్షం కురిపించాడు. గతంలో తానూ అభిషేక్ మాదిరిగా డకౌట్‌లు అయినట్లు గంభీర్ గుర్తు చేసుకున్నాడు.

"సంజు శాంసన్ ఏం చేయగలడో మనకు తెలుసు. అతడి టాలెంట్, దూకుడుపై ఎలాంటి అనుమానాలు లేవు. ఒక్కసారి కుదురుకుంటే.. మొదటి ఆరు ఓవర్లలోనే మ్యాచ్‌ను గెలిపించగలడు. జింబాబ్వేతో మ్యాచ్‌కు ముందు మేమిద్దరం కలిసి జిమ్‌లో మాట్లాడుకున్నాం. ఈ మ్యాచ్‌లో నువ్వు ఆడుతున్నావని అప్పుడే చెప్పా. 'సరే, రానివ్వు' అని మాత్రమే బదులిచ్చాడు. మా ఇద్దరి సంభాషణ అలా జరిగింది. ఇది కేవలం హెడ్ కోచ్‌గా కాదు.. ప్లేయర్ల మధ్య ఉండే అనుబంధం. ప్రాక్టీస్ సమయంలోనూ ముఖాముఖిగా ఇలాగే మాట్లాడుకుంటాం" అని గంభీర్ వెల్లడించాడు.

"టీ20 ప్రపంచ కప్ ఆరంభంలో ముగ్గురు లెఫ్ట్ హ్యాండర్లను ఆడించాం. ఆ కూర్పును బ్రేక్ చేసేందుకే సంజు శాంసన్‌ను ఆడించామని చాలా మంది అనుకొని ఉంటారు. కానీ, కారణం అది కాదు. మరింత విధ్వంసం తీసుకురావాలనేది మా ఉద్దేశం. గత ఏడాదిన్నరగా మేం చేసిందదే. మైదానంలోకి దిగితే వేగంగా ఆడటంపైనే దృష్టిపెట్టాం. ఇప్పుడు ఆ దూకుడును ఇంకాస్త పెంచాం. అలాగే ప్రత్యర్థి జట్టు ఆఫ్ స్పిన్నర్‌ను తీసుకొచ్చిందని మేం కూర్పులో సంజును తీసుకోలేదు. టాప్ ఆర్డర్ హార్డ్ హిట్టింగ్ ఇంకా కావాలనే ప్రణాళికతో సంజును ఆడించాం" అని గంభీర్ స్పష్టం చేశాడు.

### అప్పుడు నేను.. ఇప్పుడు అభిషేక్

"2014 ఐపీఎల్ సమయంలో నేనూ పరుగులు చేసేందుకు ఇబ్బందిపడ్డా. వరుసగా మూడు మ్యాచుల్లో డకౌట్ అయ్యా. ఇప్పుడు అభిషేక్ శర్మ కూడా అలాంటి పరిస్థితినే ఎదుర్కొన్నాడు. ఆ సమయంలో అభిషేక్‌కు నేను ఒకటే చెప్పా. బయట నుంచి అభిమానులు నీ స్కోర్లు చూస్తారు. నీ ఫామ్ గురించి మాట్లాడతారు. కానీ, నువ్వు ఫామ్ కోల్పోయి లేవు. పరుగులు మాత్రమే చేయలేకపోతున్నావని చెప్పా. సుమారుగా 20 లేదా 30 బంతులు ఆడి పరుగులు చేయలేకపోతేనే ఫామ్ లేదని భావించాలి. కానీ, అభిషేక్ విఫలమైన మ్యాచుల్లో ఎప్పుడూ 20 బంతులు ఎదుర్కోలేదు. ప్రతి మ్యాచ్ తర్వాత.. ఈసారి ఇంకా దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించు అని చెప్పా. అభిషేక్ నైపుణ్యంపై మాకు ఎలాంటి సందేహం లేదు. డ్రెస్సింగ్ రూమ్‌లోనూ అతడిపై మేం నమ్మకంతోనే ఉన్నాం. టీ20 ప్రపంచ కప్ కోసం బరిలోకి దిగిన ప్రతి క్రికెటర్‌పై విశ్వాసం ఉంచాం. ఆఖరికి విజేతగా నిలిచాం" అని గంభీర్ తెలిపాడు.



## ఇది ఆరంభం.. ముున్ముందూ భారత్‌దే ఆధిపత్యం: రోహిత్ శర్మ



ఐసీసీ టోర్నీల్లో ఇటీవల భారత పురుష, మహిళా జట్లు అద్భుతాలు చేశాయి. రోహిత్, సూర్య నాయకత్వంలో వరుసగా రెండు టీ20 ప్రపంచ కప్‌లను నెగ్గింది. హర్మన్ ప్రీత్ కౌర్ సారథ్యంలో తొలిసారి మహిళా వన్డే ప్రపంచ కప్‌ను సొంతం చేసుకుంది. ఐసీసీ టోర్నీల్లో భారత ఆధిపత్యానికి ఇది ఆరంభం మాత్రమేనని.. ముున్ముందూ కొనసాగుతుందని మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ఆశాభావం వ్యక్తం చేశాడు.

"భారత్ వరుసగా అద్భుతాలు సాధించడం గర్వంగా ఉంది. గత కొన్నేళ్లుగా అంతర్జాతీయ క్రికెట్‌లో టీమ్ఇండియా ఆధిపత్యం కొనసాగుతోంది. త్రివర్ణ పతాకం రెపరెపలాడుతోంది. ముున్ముందూ ఇదే దూకుడు కొనసాగుతుందని నమ్ముతున్నా. పురుషుల జట్టు వరుసగా రెండు టీ20 ప్రపంచ కప్‌లను నెగ్గింది. అయితే, మహిళా జట్టుకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నా. తొలిసారి వన్డే ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. ముంబయి వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌ను చూడటం చాలా బాగుంది. అయితే, ఇది ఆరంభం మాత్రమే. ఒక్కసారి ఇలాంటి స్థితికి చేరుకున్నాక.. ముందుకు సాగిపోవాల్సిందే. అందరిపై బాధ్యత ఇంకా పెరుగుతుంది" అని రోహిత్ వివరించాడు.

### కుర్రాళ్లూ వచ్చిన ఛాన్స్‌ను వదలొద్దు

"ఎప్పుడు అవకాశం వచ్చినా.. అందుకోవడానికి సిద్ధంగా ఉండాలి. ప్రతి సవాల్‌ను స్వీకరించాలి. అందుకోసం సన్నద్ధతే కీలకం. జాతీయ జట్టుకు ఎవరినైనా ఎంచుకున్నారంటే దానికి కారణం ఉంటుంది. మన దేశంలో చాలా పోటీ ఉంది. అండర్-14 నుంచే కష్టపడాలి. అద్భుతమైన టాలెంట్ ఉన్నా సరే కాస్త అదృష్టమూ కలిసిరావాలి. సరైన సమయంలో మనలోని ఆటగాడిని గుర్తించే వ్యక్తి తారసపడాలి. మీ దగ్గర మంచి నైపుణ్యం ఉన్నా సరే ఎవరికీ చూసే అవకాశం రాకపోతే వృథానే. లక్ ఉండటంతోపాటు.. నిరంతరం శ్రమించడం అంతకంటే ముఖ్యం. కేవలం ముంబయి క్రికెటర్లకు మాత్రమే కాదు.. జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించాలని కోరుకునే ప్రతి ఒక్కరికీ ఇదే సూత్రం వర్తిస్తుంది" అని రోహిత్ వెల్లడించాడు.

# ఫామ్‌లో లేకపోతే కెప్టెన్సీ భారమే.. కానీ: సూర్య సారథ్యంపై పాంటింగ్

టీ20 ప్రపంచ కప్ 2026లో యూఎస్ఏపై కీలక ఇన్నింగ్స్ మాత్రమే సూర్యకుమార్ యాదవ్ ఆడాడు. ఆ తర్వాత ఒక్క మ్యాచ్‌లోనూ స్థాయికితగ్గ ఆటను ప్రదర్శించలేదు. అయినా, టీమ్ఇండియా పొట్టి కప్ సొంతం చేసుకుంది. బ్యాటర్‌గా ప్రభావం చూపించలేకపోయినా.. సారథిగా మాత్రం సూర్య జట్టును ఛాంపియన్‌గా నిలిపాడు. వ్యక్తిగత ప్రదర్శన బాగోలేనప్పుడు టీమ్‌ను నడిపించడమూ కష్టంగా మారుతుందని ఆసీస్ మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ వెల్లడించాడు. సూర్య మాత్రం దానిని అధిగమించాడని పేర్కొన్నాడు.

ఇది ఆరంభం.. ముున్ముందూ భారత్‌దే ఆధిపత్యం: రోహిత్ శర్మ

"ఐసీసీ ఈవెంట్లలో నేను కెప్టెన్‌గా వ్యవహరించా. ఆ అనుభవంతో ఓ మాట చెబుతున్నా. సారథిగా మేం మైదానంలో చేసే దానికంటే ఆవల తీసుకునే నిర్ణయాలు, జట్టు సభ్యులతో వ్యవహరించే తీరు భిన్నంగా ఉంటుంది. మ్యాచ్ సమయంలో ఏం జరుగుతుందో అందరూ చూస్తారు. కానీ, బయటకు వచ్చాక వారికి తెలియని అనేక అంశాలను కెప్టెన్‌గా నిర్తర్వించాల్సి ఉంటుంది. ఇక వ్యక్తిగతంగా మంచి ఫామ్‌లో ఉంటే నాయకుడిగానూ జట్టును నడిపించడం సులువు. అలా కాకుండా పరుగులు చేసేందుకు ఇబ్బందిపడుతూ ఉంటే.. కెప్టెన్సీ కూడా భారంగా అనిపిస్తుంటుంది. ఒక్క మ్యాచ్‌లో ఫలితం తారుమారైనా.. బయట నుంచి విమర్శలు భారీగా ఎదుర్కోవాల్సి ఉంటుంది. సూర్యకుమార్ మాత్రం తన ఫామ్‌లేమి ప్రభావం పడనీయకుండా భారత్‌ను విజేతగా నిలిపాడు. గత నెల రోజులు అభిషేక్, సంజు శాంసన్‌తో సూర్య మమేకమైన తీరు ఆసక్తికరంగా అనిపించింది. వీరిద్దరినీ ఓపెనర్లుగా కొనసాగించి సత్ఫలితాలను రాబట్టాడు. సంజుపై నమ్మకం ఉంచి అతడికి అవకాశం ఇవ్వడమే టీమ్ఇండియా తీసుకున్న గొప్ప నిర్ణయం. కీలక సమయంలో ఈ మార్పుతో జట్టులో జోష్ వచ్చింది. చివరికి టీ20 ప్రపంచ కప్‌ను టీమ్ఇండియా సొంతం చేసుకుంది" అని పాంటింగ్ విశ్లేషించాడు.



## ఐసీసీ కంటే ఏదీ గొప్పది కాదు: పాక్-బంగ్లా వరల్డ్ కప్ డ్రామాలపై జై షా

ఇటీవల ముగిసిన టీ20 ప్రపంచ కప్‌నకు ముందు పాకిస్థాన్, బంగ్లాదేశ్ వేసిన డ్రామాలు అన్నీఇన్నీ కావు. భారత్‌తో రాజకీయపరమైన విభేదాల నేపథ్యంలో బంగ్లాదేశ్ తమ మ్యాచులను శ్రీలంకలోనే నిర్వహించాలని పట్టుబట్టింది. ఐసీసీ మాత్రం అలాంటిదేమీ కుదరదని తేల్చి చెప్పడంతో ఏకంగా టోర్నీ నుంచే బంగ్లాదేశ్ వైదొలిగింది. మరోవైపు బంగ్లాకు మద్దతుగా తామూ వరల్డ్ కప్‌ను బహిష్కరిస్తామని పాకిస్థాన్ క్రికెట్ జట్టు హంగామా చేసిన సంగతి తెలిసిందే. చివరికి ఆర్థికపరమైన ఇబ్బందులను కొనితెచ్చుకోవడం ఎందుకని భావించి.. పాకిస్థాన్ ఆడింది. సూపర్-8 నుంచి నిష్క్రమించిన సంగతి తెలిసిందే. తాజాగా ఆ పరిణామాలపై ఐసీసీ ఛైర్మన్ జైషా కీలక వ్యాఖ్యలు చేశారు. ముంబయిలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడారు.

### ఆ అద్భుతానికి 25 ఏళ్లు..

"వరల్డ్ కప్‌ను ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించాలనేది ఐసీసీ ఉద్దేశం. కొన్ని జట్లు పాల్గొనబోమని బెదిరింపులకు దిగాయి. వాటన్నింటినీ అధిగమించి విజయవంతంగా మెగా టోర్నీని నిర్వహించాం. ఐసీసీ ఛైర్మన్‌గా నేను ఒకటే మాట చెప్పదల్చుకున్నా.. ఐసీసీ కంటే కూడా ఏ జట్టూ గొప్పది కాదు. కేవలం ఒక్క టీమ్‌తో సంస్థ ఏర్పడదు. అన్ని జట్ల సమూహంతోనే ఆర్గనైజేషన్ రూపొందింది" అని జైషా స్పష్టం చేశారు.

### రికార్డులన్నీ బద్దలు..

"ఈసారి ప్రపంచ కప్ వ్యూయర్‌షిప్‌పరంగానూ కొత్త రికార్డులకు నాంది పలికింది. ఏకకాలంలో 7.2 మిలియన్ వీక్షకులు మ్యాచ్‌ను చూశారు. ఓవరాల్ వీక్షణల్లోనూ పాత రికార్డులు కనుమరుగు అయ్యాయి. భారత్‌కు యూఎస్ఏ, పాకిస్థాన్‌కు నెదర్లాండ్స్ గట్టిపోటీనిచ్చాయి. ఆస్ట్రేలియాను జింబాబ్వే మట్టికరిపించింది. ఇంగ్లాండ్‌కు నేపాల్ ఓటమి భయం చూపించింది.

Publishers & Owner Gunnala lavanya PLOT NO 332/P, ROAD NO 13, KRUSHI NAGAR, MADINAGUDA, MIYAPUR, SERILINGAMPALLY, RANGAREDDY, TELANGANA-500049. RNI: TGTEL/26/A0320. Printers VASISTA PRINTERS, 18-97#306, 3rd loor, Rajini gandha Complex, kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Editor Gunnala Anilreddy Phone 9642844456, 9705043131